


# తొలివార్త
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A0357
ప్రజా గళం మా కలం.....
www.tolivaartha.com
www.epaper.tolivaartha.com

ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ సంపుటి : 02 సంచిక : 37 వెల : 4/- పేజీలు : 08 శనివారం 13 - 06 - 2026

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial



రిపోర్టర్లు కావలెను...

తొలివార్త తెలుగు దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్చార్జిలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించవలసిన నెంబరు : 90108 80040


## వచ్చే వేసవిలోగా మేడిగడ్డ
# మరమ్మతు పనులు పూర్తి

- మేడిగడ్డ బ్యారేజీ పనులను పరిశీలించిన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి
- బీఆర్ఎస్ తప్పుడు నిర్ణయాలతో బ్యారేజీలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్న ఉత్తమ్
- రైతుల ప్రయోజనాలు, ప్రాజెక్టుల భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్న మంత్రి
- పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చేలా ప్రభుత్వం పనుల్లో వేగం
- పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ ప్రత్యేక దృష్టి



**తొలివార్త, హైదరాబాద్, జూన్ 12 :**
వచ్చే ఏడాది వేసవి నాటికి మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చేలా ప్రభుత్వం పనుల్లో వేగం పెంచింది. సాంకేతిక, హైడ్రలాజికల్ అధ్యయనాలు పూర్తి చేయడంతో పాటు సెప్టెంబర్ నాటికి పునరుద్ధరణ డిజైన్లు సిద్ధం చేయాలని భావిస్తోంది. పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి పనులను పర్యవేక్షిస్తుండటంతో కాళేశ్వరం పనులు ఊపందుకున్నాయి. ఇప్పటికే కొన్ని కీలకమైనవి పూర్తికాగా మరికొన్ని పరీక్షలు శరవేగంగా సాగుతున్నాయి.కాళేశ్వరం బ్యారేజీ మరమ్మతు పనులు చకచకా సాగుతున్నాయి. గోదావరికి, ప్రాణహితకు వరద ముందుగా ప్రారంభమైతే - మిగతా 2 లో



## మీనాక్షి రాజ్యసభ నామినేషన్ వివాదంపై సిట్ విచారణ జరిపించండి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ప్రతి అంశానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ దర్యాప్తులు ఏర్పాటు చేస్తోందన్న కేటీఆర్
- మీనాక్షికి వ్యతిరేకంగా కొందరు కాంగ్రెస్ నేతలు వ్యవహరించి ఉండొచ్చని వ్యాఖ్య
- పార్టీ ద్రోహులను రాహుల్ గాంధీ గుర్తించాలని సూచన

**తొలివార్త, హైదరాబాద్, జూన్ 12 :**
కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మీడియా - మిగతా 2 లో

## అయితే ఓట్ చోరీ
# లేకుంటే సీట్ చోరీ


2 లో

- బీజేపీకి రెండే తెలుసన్న ముఖ్యమంత్రి రేవంత్
- బీజేపీ కార్యకర్తలా ఆర్వో
- మీనాక్షి నటరాజన్ వ్యవహారంలో ఆర్వో బీజేపీ కార్యకర్తలా వ్యవహరించారన్న సీఎం
- బీజేపీ నేతలు కిమ్ జాంగ్‌లాగే ప్రవర్తిస్తున్నారని విమర్శ

## ఎల్‌నినో ఎంట్రీ..
# రాబోయే నెలల్లో మరింత తీవ్రరూపం!

- పసిఫిక్‌లో అధికారికంగా ప్రారంభమైన ఎల్‌నినో
- రుతుపవనాల కాలంలో ప్రభావం మరింత పెరిగే అవకాశం
- ఎల్‌నినో ప్రభావానికి గురయ్యే 197 జిల్లాలను గుర్తించిన కేంద్రం
- రాష్ట్రాలవారీగా ప్రత్యేక అత్యవసర ప్రణాళికలు సిద్ధం
- ఈ ఏడాది వర్షపాతం సాధారణం కంటే తక్కువ ఉండొచ్చని అంచనా



**తొలివార్త, ఢిల్లీ, జూన్ 12 :**
భారత వర్షాకాలాన్ని ప్రభావితం చేసే కీలక వాతావరణ పరిణామమైన ఎల్‌నినో మళ్లీ పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకటించింది. ప్రస్తుతం కొనసాగుతున్న నైరుతి రుతుపవనాల కాలంలో ఈ ప్రభావం మరింత బలపడే అవకాశం ఉందని హెచ్చరించింది. దీంతో దేశవ్యాప్తంగా వర్షపాతం, వ్యవసాయం, నీటి లభ్యతపై ప్రతికూల ప్రభావం పడనుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.ఐఎండీ విడుదల - మిగతా 2 లో

## సుప్రీం తీర్పు ఎదురుదెబ్బ కాదు


2 లో

- కాంగ్రెస్ నేత మీనాక్షి నటరాజన్
- రాజ్యసభ నామినేషన్ తిరస్కరణపై మీనాక్షి నటరాజన్ పిటిషన్ కొట్టివేత
- ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసిన సుప్రీంకోర్టు

## దేశంలో భయం సృష్టించేందుకు
# దావూద్ ముఠా స్కెచ్



- హెచ్చరించిన ఐబీ
- దేశవ్యాప్తంగా టార్గెటెడ్ హత్యలకు దావూద్ గ్యాంగ్ కుట్ర
- ప్రజల్లో భయాందోళనలు సృష్టించడమే లక్ష్యమని నిఘా వర్గాల హెచ్చరిక
- ఉత్తర భారతంలో షార్ప్‌షూటర్లను రిక్రూట్ చేసుకుంటున్న ముఠా
- ప్రముఖులు కాకుండా, స్థానికంగా పలుకుబడి ఉన్నవారే టార్గెట్
- పాకిస్థాన్ నుంచి దావూద్ అనుచరుడు మున్నా జింగాడా పర్యవేక్షణ

**తొలివార్త, ఢిల్లీ, జూన్ 12 :**
భారత్‌లో అశాంతిని రేకెత్తించేందుకు అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీంకు చెందిన డి-కంపెనీ మరో భారీ కుట్రకు తెరలేపినట్లు భారత నిఘా వర్గాలు హెచ్చరించాయి. దేశవ్యాప్తంగా వరుసగా 'టార్గెట్ కిల్లింగ్స్' చేసేందుకు ఉత్తర భారతదేశం సహా ఇతర ప్రాంతాల నుంచి షార్ప్‌షూటర్లను ఈ ముఠా రిక్రూట్ చేసుకుంటున్నట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) అధికారులు వెల్లడించారు.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ ముఠా ప్రముఖులను కాకుండా, స్థానికంగా పలుకుబడి కలిగిన సామాన్య పౌరులనే లక్ష్యంగా చేసుకుంటోంది. వరుస హత్యల ద్వారా ప్రజల్లో నిరంతర అభద్రతా భావాన్ని, - మిగతా 2 లో

## లక్నో-ఢిల్లీ ఇండిగో విమానానికి
# బాంబు బెదిరింపు


2 లో

## ఏపీ పునర్నిర్మాణానికి
# కూటమి కట్టుబడి ఉంది



- ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- ప్రజల తీర్పే చరిత్రను మార్చిందపవన్ కల్యాణ్
- ప్రజాస్వామ్యంలో తుది నిర్ణేతలు ప్రజలేనన్న పవన్
- రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కూటమి ఏర్పడిందని స్పష్టీకరణ
- ఎన్నికల హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి
- విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకున్నామని వ్యాఖ్య

**తొలివార్త, అమరావతి, జూన్ 12 :**
ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయనిర్ణేతలు ప్రజలేనని, వారి తీర్పును మించిన శక్తి ఏదీ లేదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు కేవలం ప్రభుత్వ మార్పునకు మాత్రమే పరిమితం కాలేదని, రాష్ట్ర భవిష్యత్తుకు కొత్త దిశను నిర్దేశించిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం కోసం ప్రజలు కూటమిపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా తిరుపతి సమీపంలోని దామినేడులో నిర్వహించిన 'రెండేళ్ల నమ్మకం.. అభివృద్ధి, సంక్షేమం' బహిరంగ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చారిత్రక విజయానికి కారణమైన ప్రజలకు, కూటమి శ్రేణులకు - మిగతా 2 లో

## పాలకులం సేవకులం..
# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాం

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- రెండేళ్ల పాలనపై సీఎం చంద్రబాబు
- ఏపీలో రెండేళ్లు పూర్తి చేసుకున్న ఎన్డీఏ ప్రభుత్వం
- గత ప్రభుత్వ సవాళ్లు, సంక్షోభాలను అధిగమించి ముందుకు వెళ్తున్నాం
- అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అందించడమే లక్ష్యమని వెల్లడి
- ఐదు కోట్ల మంది ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నామన్న సీఎం చంద్రబాబు
- పాలకులుగా కాకుండా ప్రజలకు సేవకులుగా పనిచేస్తున్నామని వెల్లడి




**తొలివార్త, అమరావతి, జూన్ 12 :**
ఏపీలో టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి శుక్రవారంతో రెండేళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు స్పందిస్తూ, గత వైసీపీ ప్రభుత్వం మిగిల్చి వెళ్లిన సవాళ్లు, సంక్షోభాలను అధిగమించి, ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందిస్తున్నామని స్పష్టం చేశారు.సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా చంద్రబాబు తన అభిప్రాయాలను పంచుకున్నారు. "ఐదు కోట్ల ప్రజల అపారమైన నమ్మకంతో ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పడి నేటికి సరిగ్గా రెండేళ్లు పూర్తయింది. గత ప్రభుత్వం సవాళ్లు, సంక్షోభాలు, అపరిష్కృత సమస్యల వారసత్వాన్ని మిగిల్చి వెళ్లగా, వాటన్నింటినీ అధిగమించి మేము ముందుకు సాగుతున్నాం" అని ఆయన పేర్కొన్నారు.పాలనపై తమ ప్రభుత్వ విధానాన్ని వివరిస్తూ.. "అధికారం ఒక బాధ్యత అని, పాలకులు ప్రజలకు సేవకులని మా ప్రగాఢ - మిగతా 2 లో

## ఏపీలో 529 వైద్య పోస్టుల భర్తీకి ప్రకటన

- ఏపీలో 419 స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల
- కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగాల భర్తీకి ఆరోగ్య శాఖ ప్రకటన
- ఫార్మసిస్ట్, మల్టీ రిహాబిలిటేషన్ వర్కర్ పోస్టులు కూడా భర్తీ
- జూన్ 13 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ




**తొలివార్త, అమరావతి, జూన్ 12 :**
ఆంధ్రప్రదేశ్‌లోని ఉద్యోగార్థులకు వైద్య, ఆరోగ్య శాఖ తీపి కబురు అందించింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో, కాంట్రాక్టు ప్రాతిపదికన 419 స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే ప్రక్రియ జూన్ 13, 2026 నుంచి ప్రారంభం - మిగతా 2 లో

# సంపాదకీయం

## డిజిటల్ సోషల్ మీడియా, సినిమాలలో అశ్లీలత, ప్రమాదకరమైన స్టంట్లపై నియంత్రణ అత్యవసరం

నేటి ఆధునిక సమాజంలో డిజిటల్ సోషల్ మీడియా మనిషి జీవన విధానంలో ఒక భాగంగా మారిపోయింది. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్, వెబ్ సిరీస్‌లు, సినిమాలు, షార్ట్ వీడియో యాప్స్ ఇవన్నీ వినోదానికి మాత్రమే కాకుండా మన ఆలోచనలపై, ప్రవర్తనపై, ముఖ్యంగా యువత మానసిక స్థితిపై కూడా తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయి. సాంకేతిక అభివృద్ధి సమాజానికి ఎంతో మేలు చేస్తున్నప్పటికీ, అదే టెక్నాలజీని తప్పుదోవలో ఉపయోగించడం వల్ల సమాజంలో అనేక విపరీత ధోరణులు పెరుగుతున్నాయి. ఆకర్షణ అనేది ఒక్క క్షణంలో కలిగే భావన. అది చిన్నవారైనా, పెద్దవారైనా, చదువుకున్నవారైనా, సాధారణ వ్యక్తులైనా ఎవరినీ వదలదు. ప్రస్తుతం డిజిటల్ సోషల్ ప్లాట్‌ఫామ్స్‌లో ప్రసిద్ధి కోసం, ఫాలోవర్స్ కోసం, వ్యూస్ కోసం కొంతమంది హద్దులు దాటే కంటెంట్‌ను రూపొందిస్తున్నారు. అశ్లీలత, అసభ్యత, శరీర ప్రదర్శన, ద్వంద్వార్థ సంభాషణలు వంటి విషయాలను వినోదం పేరుతో ప్రచారం చేస్తున్నారు. ఆ వీడియోలను చూసే కొందరు యువత ప్రభావితమై తప్పుదోవ పడుతున్నారు. తాత్కాలిక ఆకర్షణ వల్ల జీవితాలను పాడు చేసుకుంటున్నారు. ఇప్పటి పరిస్థితుల్లో సోషల్ మీడియా ద్వారా కేవలం కొన్ని నిమిషాల్లోనే లక్షల మందికి కంటెంట్ చేరుతుంది. అందులో మంచి విషయాలు ఉంటే సమాజం ముందుకు వెళ్తుంది. కానీ చెడు ధోరణులు ఉంటే అవి కూడా అంతకంటే వేగంగా వ్యాపిస్తాయి. విచారకరమైన విషయం ఏమిటంటే, కొందరు తమ వీడియోలు వైరల్ కావాలని, తాము సెలబ్రిటీలు కావాలని అసభ్యకరమైన కంటెంట్‌ను సృష్టిస్తున్నారు. తర్వాత అదే కంటెంట్ వల్ల సమాజంలో జరిగే అనర్థాలపై చర్చలు జరుగుతున్నాయి. ఇది బాధాకరమైన పరిస్థితి. సినిమాలు, సీరియళ్లు, వెబ్ సిరీస్‌లలో కూడా ఇటీవల అశ్లీలత మోతాదు అధికమవుతోంది. కథలో అవసరం లేకపోయినా యువతను ఆకర్షించాలనే ఉద్దేశంతో అసభ్యకర దృశ్యాలు, సంభాషణలు చేర్చడం పెరిగింది. వీటిని ఎక్కువసేపు చూస్తున్న యువతలో ఆలోచనా విధానం మారిపోతోంది. మహిళలను గౌరవంతో కాకుండా ఆకర్షణ కోణంలో చూడటం, ప్రేమను తప్పుగా అర్థం చేసుకోవడం, సంబంధాల విలువ తగ్గిపోవడం వంటి పరిణామాలు కనిపిస్తున్నాయి. మన దేశం "వంద దోషులు తప్పించుకున్నా ఒక్క నిర్దోషికి శిక్ష పడకూడదు" అనే మానవతా భావనతో నడుస్తుంది. కానీ నేడు విపరీత ధోరణులు, అశ్లీల ప్రచారాలు కారణంగా ఎంతోమంది యువకులు తెలియకుండానే దోషులుగా మారుతున్నారు. క్షణిక ఆకర్షణ వల్ల నేరాలకు పాల్పడుతున్నారు. తరువాత జీవితాన్ని నష్టపోతున్నారు, జీవితాంతం పశ్చాత్తాపంతో జీవిస్తున్నారు. దీనికి ప్రధాన కారణాల్లో ఒకటి నియంత్రణ లేని డిజిటల్ కంటెంట్. అభివృద్ధి అంటే కేవలం టెక్నాలజీ పెరగడం కాదు. మన ఆలోచనలు, సంస్కారం, బాధ్యత కూడా పెరగాలి. సమాజానికి ఉపయోగపడే కంటెంట్‌ను ప్రోత్సహించాలి. యువతకు స్ఫూర్తినిచ్చే సినిమాలు, విలువలను నేర్పే కథలు, జ్ఞానం పెంచే వీడియోలు ఎక్కువగా రావాలి. వినోదం అవసరమే కానీ అది విలువలు కోల్పోయే స్థాయికి వెళ్లకూడదు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఏం చూస్తున్నారు, ఎలాంటి కంటెంట్‌ను అనుసరిస్తున్నారు అనే విషయంపై శ్రద్ధ పెట్టాలి. పాఠశాలలు, కళాశాలలు విద్యతో పాటు నైతిక విలువలను కూడా బోధించాలి. ప్రభుత్వం, సెన్సార్ వ్యవస్థ, డిజిటల్ సోషల్ ప్లాట్‌ఫామ్స్ కూడా సమాజ బాధ్యతను గుర్తించి అశ్లీల కంటెంట్‌పై కఠిన నియంత్రణలు తీసుకురావాలి. మరికొందరు ఎక్కువ వ్యూస్, లైక్స్, ఫాలోవర్ల కోసం ప్రమాదకరమైన స్టంట్లు చేస్తున్నారు. రైళ్లపై ఎక్కడం, వేగంగా వాహనాలు నడపడం, ఎత్తైన ప్రదేశాల్లో సెల్ఫీలు తీసుకోవడం, ప్రమాదకర విన్యాసాలు చేయడం వంటి చర్యలు ప్రాణాలకే ప్రమాదంగా మారుతున్నాయి. వీటిని చూసి సరైన అవగాహన లేని యువత, చిన్నారులు కూడా వాటిని అనుకరించడానికి ప్రయత్నిస్తున్నారు. వీడియోలో కనిపించే కొన్ని క్షణాల వినోదం వెనుక ఎంతటి ప్రమాదం దాగి ఉందో గుర్తించలేక ప్రమాదాల బారిన పడుతున్నారు. కొందరు తీవ్ర గాయాలకు గురవుతుండగా, మరికొందరు ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. ఒక వ్యక్తి చేసిన నిర్లక్ష్యపు పని వల్ల కుటుంబం మొత్తం బాధపడాల్సి వస్తుంది. తల్లిదండ్రులు తమ పిల్లలను కోల్పోతారు, కుటుంబం ఆర్థికంగా మరియు మానసికంగా నష్టపోతుంది. కేవలం కొన్ని లైక్స్, షేర్ల కోసం జీవితాన్ని పణంగా పెట్టడం ఎంత మాత్రం సమంజసం కాదు. సోషల్ మీడియాను మంచి విషయాల కోసం, జ్ఞానాన్ని పెంచుకోవడానికి, ప్రతిభను ప్రదర్శించడానికి ఉపయోగించాలి. ప్రమాదకర స్టంట్లను ప్రోత్సహించకుండా, వాటి వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించాలి. యువత కూడా ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటేనే తమ భవిష్యత్తును సురక్షితంగా కాపాడుకోగలరు. సమాజం అభివృద్ధి చెందాలంటే మంచి ఆలోచనలు పెరగాలి కానీ విపరీత పోకడలు కాదు. ఒక వ్యక్తి చేసే తప్పు అతని జీవితాన్నే కాదు, కుటుంబాన్ని, సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. కాబట్టి సోషల్ మీడియాను జాగ్రత్తగా ఉపయోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత. వినోదం పేరుతో విలువలను కోల్పోకూడదు, సాంకేతికత మనిషిని ఎదగనివ్వాలి కానీ చెడగొట్టకూడదు.



డాక్టర్. వై. సంజీవ కుమార్,
ఫౌండర్ & ప్రెసిడెంట్,
స్కై ఫౌండేషన్,
9393613555,
9493613555..

## ఏపీలో 529 వైద్య పోస్టుల భర్తీకి ప్రకటన

**మొదటిపేజీ తరువాయి -** కానుంది. ఈ నోటిఫికేషన్ ద్వారా స్టాఫ్ నర్సు పోస్టులతో పాటు 24 ఫార్మసిస్ట్, 86 మల్టీ రిహాబిలిటేషన్ వర్కర్ పోస్టులను కూడా భర్తీ చేయనున్నారు. మొత్తంగా 529 పోస్టుల భర్తీకి ప్రభుత్వం సిద్ధమైంది. ఎంపికైన అభ్యర్థులను పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ప్రభుత్వ ఆసుపత్రులు, నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు, జిల్లా ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ల వంటి వివిధ విభాగాలలో నియమించనున్నారు.ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో ఈ నియామక ప్రక్రియ కొనసాగుతోంది. గురువారం (11వ తేదీ) వెలువడిన ఈ ప్రకటన ప్రకారం, అర్హులైన అభ్యర్థులు జూన్ 30, 2026 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. విద్యార్హతలు, వయోపరిమితి, రిజర్వేషన్లు మరియు ఎంపిక విధానానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లను సందర్శించాలని అధికారులు సూచించారు.

## ఎల్‌నినో ఎంట్రీ.. రాబోయే నెలల్లో మరింత తీవ్రరూపం!

**మొదటిపేజీ తరువాయి -** చేసిన తాజా నివేదిక ప్రకారం భూమధ్యరేఖా పసిఫిక్ ప్రాంతంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయిని మించి పెరగడంతో ఎల్‌నినో పరిస్థితులు అధికారికంగా ప్రారంభమయ్యాయి. వాతావరణ వ్యవస్థల్లో కూడా ఈ మార్పుల ప్రభావం కనిపించడం ప్రారంభమైందని తెలిపింది. రాబోయే నెలల్లో ఈ పరిస్థితులు మరింత తీవ్రరూపం దాల్చే అవకాశముందని అంచనా వేసింది.పసిఫిక్ మహాసముద్రంలోని మధ్య, తూర్పు ప్రాంతాల్లో సముద్ర జలాలు అసాధారణంగా వేడెక్కే సహజ వాతావరణ ప్రక్రియే ఎల్‌నినో. భారతదేశంలో ఇది అత్యంత కీలకమైన అంశంగా పరిగణిస్తారు. ఎందుకంటే గతంలో ఎల్‌నినో ప్రభావం ఉన్న సంవత్సరాల్లో సాధారణ కంటే తక్కువ వర్షపాతం నమోదవడం, వ్యవసాయ ఉత్పత్తి తగ్గడం వంటి పరిస్థితులు ఎదురయ్యాయి.ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావానికి గురయ్యే అత్యంత సున్నితంగా ఉన్న 197 జిల్లాలను గుర్తించామన్నారు. వాటి కోసం రాష్ట్రాలవారీగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. ప్రతి వారం పరిస్థితిని సమీక్షిస్తున్నామని, అవసరమైన విత్తనాలు, వ్యవసాయ సామగ్రిని ముందుగానే నిల్వ చేశామని వెల్లడించారు.రైతుల్లో అవగాహన పెంచేందుకు 'ఖేత్ బచావో అభియాన్' పేరుతో దేశవ్యాప్త కార్యక్రమాన్ని కూడా ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు సాధారణ సగటు వర్షపాతం కంటే సుమారు 90 శాతం మాత్రమే నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ ఇప్పటికే అంచనా వేసింది. ఎల్‌నినో ప్రభావం పెరిగితే రుతుపవనాల సీజన్ రెండో భాగంలో వ్యవసాయ రంగానికి మరిన్ని సవాళ్లు ఎదురయ్యే అవకాశముందని అధికారులు హెచ్చరిస్తున్నారు.


## అయితే ఓట్ చోరీ లేకుంటే సీట్ చోరీ



**మొదటిపేజీ తరువాయి -** బీజేపీకి రెండే తెలుసని, అయితే ఓట్ చోరీ లేకుంటే సీట్ చోరీ అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జీ మీనాక్షి నటరాజన్‌పై అసలు కేసే లేదని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందులో రిటర్నింగ్ అధికారి కమలం పార్టీ కార్యకర్తలా వ్యవహరించారని సీఎం ఆరోపించారు.బీజేపీ ఇప్పటిదాకా గాడ్సేను ఆదర్శంగా తీసుకుందని అనుకున్నామని, అయితే ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌ను ఆదర్శంగా తీసుకుందని సీఎం వ్యాఖ్యానించారు. కిమ్ లాగనే బీజేపీ నేతలు ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఉత్తరకొరియాలోనూ ఎన్నికలు జరుగుతాయని, కానీ ఫలితాలు మాత్రమ అధ్యక్షుడు చెప్పిన విధంగా వస్తాయన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. మోదీనే తనను కౌగిలించుకున్నారని, తాను కౌగిలించుకోలేదని రేవంత్ చెప్పారు.


# పాలకులం సేవకులం.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాం

**మొదటిపేజీ తరువాయి -** నమ్మకం. ప్రతి పౌరుడు, ప్రతి కుటుంబం, సమాజంలోని ప్రతి వర్గం విజయం, శ్రేయస్సే మా ఎజెండా. వారి ఆశలు, ఆకాంక్షలను నెరవేరుస్తూ రాష్ట్ర భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాం" అని చంద్రబాబు అన్నారు.ఈ రెండేళ్ల ప్రయాణంలో కేంద్ర ప్రభుత్వ సహకారానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. "రాష్ట్ర అభివృద్ధికి ప్రతి అడుగులో అండగా నిలుస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ప్రజల తరఫున నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. కేంద్ర ప్రభుత్వ సహకారంతో, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భాగస్వామ్యంతో 'స్వర్ణాంధ్ర' దిశగా పయనిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. తమకు అండగా నిలిచిన రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల మద్దతు ఇలాగే కొనసాగాలని




ఆకాంక్షించారు.కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా 'ఎక్స్'లో స్పందించారు. "రెండేళ్ల క్రితం, ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఒక కొత్త ప్రారంభం కోసం ఎన్డీఏపై నమ్మకం ఉంచారు. మా ముందున్న సవాళ్లు చాలా పెద్దవి. రాష్ట్ర భవిష్యత్తుపై తిరిగి విశ్వాసం నింపడం అంత సులభమైన పని కాదు" అని ఆయన పేర్కొన్నారు."గడిచిన రెండేళ్లలో ప్రధాని మోదీ మార్గదర్శకత్వంలో, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో బలమైన కేంద్ర-రాష్ట్ర భాగస్వామ్యం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను తిరిగి వృద్ధి, అవకాశాలు, అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నం జరిగింది. ఇంకా చేయాల్సింది చాలా ఉన్నప్పటికీ, ఈ రోజు మన ప్రజల్లో పునరుద్ధరించబడిన ఆశావాదం, రాష్ట్రం సరైన దిశలో పయనిస్తోందన్న విశ్వాసం మాకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తోంది. ప్రజలు మాపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు" అని రామ్మోహన్ నాయుడు తన పోస్టులో పేర్కొన్నారు.

## ఏపీ పునర్నిర్మాణానికి కూటమి కట్టుబడి ఉంది



**మొదటిపేజీ తరువాయి -** పవన్ కృతజ్ఞతలు తెలిపారు."రెండేళ్ల క్రితం ప్రజలు మాకు కేవలం అధికారాన్ని ఇవ్వలేదు.. ఒక పెద్ద బాధ్యతను అప్పగించారు. అహంకారం, విధ్వంసక రాజకీయాలపై ప్రజాస్వామ్యం సాధించిన విజయమే 2024 ఎన్నికల ఫలితం. రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం కోసం కూటమి ఏర్పడింది. అధికారాన్ని పంచుకోవడం కోసం కాదు.. బాధ్యతను పంచుకోవడం కోసం ఈ కూటమి ముందుకొచ్చింది" అని పవన్ అన్నారు. జనసేన కేవలం 21 స్థానాల్లో పోటీ చేసినప్పటికీ, ప్రజల ఆశీర్వాదంతో అన్ని స్థానాల్లో విజయం సాధించడం తమపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పవన్ స్పష్టం చేశారు. గ్రామీణాభివృద్ధికి కీలకమైన పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే ఎన్‌డీయే ప్రభుత్వ సమష్టి కృషి వల్ల విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను అడ్డుకోగలిగామని తెలిపారు. దేశంలో అత్యధిక కాలం నిరంతరాయంగా ఎన్నికైన ప్రధానమంత్రిగా కొనసాగుతున్న నరేంద్ర మోదీకి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు.ఇటీవల జరిగిన విశాఖ స్టీల్ ప్రమాదంలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదకరమని పవన్ పేర్కొన్నారు. ఆ దుర్ఘటన కారణంగానే ఈ నెల 9న జరగాల్సిన కార్యక్రమాన్ని వాయిదా వేసి ఇప్పుడు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

## దేశంలో భయం సృష్టించేందుకు దావూద్ ముఠా స్కెచ్



**మొదటిపేజీ తరువాయి -** భయాందోళనలను కలిగించడమే వీరి ప్రధాన వ్యూహంగా కనిపిస్తోంది. ఎవరినైనా లక్ష్యంగా చేసుకోవచ్చనే హెచ్చరికలను పంపి, స్థానికంగా తీవ్ర గందరగోళం సృష్టించాలని వారు యత్నిస్తున్నారు.ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్, యూపీ ఏటీఎస్, ఎన్ఐఏ సంయుక్తంగా దావూద్‌కు చెందిన ఉగ్రవాద ముఠాను ఛేదించిన కొద్ది రోజులకే ఈ కొత్త కుట్ర వెలుగులోకి రావడం గమనార్హం. పాకిస్థాన్ నుంచి దావూద్ ప్రధాన అనుచరుడు మున్నా జింగాడా (సయ్యద్ ముజాకిర్ ముద్దసర్ హుస్సేన్) ఈ కొత్త నెట్‌వర్క్‌ను పర్యవేక్షిస్తున్నట్లు దర్యాప్తు ఏజెన్సీలు అనుమానిస్తున్నాయి. పంజాబ్, ముంబై, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి షార్ప్‌షూటర్లను నియమించుకుని, అధికారులకు అనుమానం రాకుండా వారిని సొంత రాష్ట్రాల వెలుపల దాడులకు పురమాయిస్తున్నట్లు తెలుస్తోంది. నిఘా వర్గాల హెచ్చరికలతో దేశవ్యాప్తంగా భద్రతా సంస్థలు అప్రమత్తమయ్యాయి. ఉగ్రవాద-నేరపూరిత నెట్‌వర్క్‌ల నుంచి ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతానికి ఈ కొత్త నెట్‌వర్క్ ద్వారా ఎలాంటి హత్యలు జరిగినట్లు నిర్ధారణ కాలేదని, అయినప్పటికీ ముప్పు తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉన్నామని వారు స్పష్టం చేశారు.

# సుప్రీం తీర్పు ఎదురుదెబ్బ కాదు



**మొదటిపేజీ తరువాయి -** రాజ్యసభ నామినేషన్ తిరస్కరణపై సుప్రీంకోర్టులో చుక్కెదురైనప్పటికీ, ఇది తనకు ఎదురుదెబ్బ కాదని కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యానికి ఏం జరుగుతోందో ఈ ఘటనతో బహిర్గతమైందని ఆమె వ్యాఖ్యానించారు. రాజ్యాంగ సంస్థలపై గౌరవం ఉందని, అందుకే కోర్టు తీర్పుపై నేరుగా స్పందించనని తెలిపారు.ఈ పరిణామం తనను షాక్‌కు గురిచేయలేదని మీనాక్షి నటరాజన్ అన్నారు. ఎన్నికల కమిషన్ పనితీరుపై తమకు నమ్మకం లేదని, అయితే తమ న్యాయపరమైన వాదనలో ఎలాంటి బలహీనత లేదని ఆమె పేర్కొన్నారు.మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు వేసిన తన నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తిరస్కరించడాన్ని సవాలు చేస్తూ మీనాక్షి నటరాజన్ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎ.ఎస్. చందూర్‌కర్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం కొట్టివేసింది. నామినేషన్ తిరస్కరణకు గురైన తర్వాత, ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్నప్పుడు న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేవని స్పష్టం చేసింది. దీనిపై ఎన్నికల సంఘంలో పిటిషన్ ద్వారానే పరిష్కారం వెతుక్కోవాలని సూచించింది.2022లో తెలంగాణలో నమోదైన ఒక క్రిమినల్ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేయడంతో జూన్ 9న రిటర్నింగ్ అధికారి ఆమె నామినేషన్‌ను తిరస్కరించారు. అయితే, రెండేళ్లకు పైగా శిక్ష పడే అవకాశం ఉన్న కేసుల వివరాలు మాత్రమే వెల్లడించాల్సి ఉంటుందని, ఈ కేసులో కేవలం సమన్లు మాత్రమే జారీ అయ్యాయని ఆమె తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదించారు.

# లక్నో-ఢిల్లీ ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

**టాయిలెట్ లో నోట్!**

**లక్నో నుంచి ఢిల్లీ వెళ్లే ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు**

**విమానం టాయిలెట్‌లో టిష్యూ పేపర్‌పై రాసి ఉన్న 'బాంబ్' నోట్**

**ప్రయాణికులను దించివేసి, విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అధికారులు**

**ఇది కేవలం అబద్ధపు బెదిరింపు అని నిర్ధారణ**



**మొదటిపేజీ తరువాయి -** లక్నో నుంచి ఢిల్లీ బయలుదేరాల్సిన ఇండిగో విమానంలో శుక్రవారం ఉదయం బాంబు బెదిరింపు కలకలం సృష్టించింది. విమానం టేకాఫ్‌కు సిద్ధమవుతున్న తరుణంలో, విమానంలోని టాయిలెట్‌లో ఒక టిష్యూ పేపర్‌పై 'బాంబ్' అని రాసి ఉండటాన్ని సిబ్బంది గమనించారు. దీంతో అప్రమత్తమైన అధికారులు తక్షణమే విమానాన్ని నిలిపివేశారు.లక్నోలోని చౌదరి చరణ్ సింగ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఉదయం 10:45 గంటలకు ఈ విమానం ఢిల్లీకి బయలుదేరాల్సి ఉంది. సుమారు 180 మంది ప్రయాణికులతో టేకాఫ్‌కు సిద్ధమవుతున్న సమయంలో ఈ ఘటన వెలుగుచూసింది. భద్రతా నిబంధనల (ప్రోటోకాల్) ప్రకారం విమానాన్ని వెంటనే ఐసోలేషన్ బేకు తరలించారు. ప్రయాణికులను సురక్షితంగా కిందకు దించి, బాంబ్ స్క్వాడ్, స్నిఫర్ డాగ్స్ సహాయంతో విమానాన్ని, ప్రయాణికుల లగేజీని క్షుణ్ణంగా తనిఖీ చేశారు.గంటల తరబడి నిర్వహించిన సోదాల్లో ఎటువంటి పేలుడు పదార్థాలు లేదా అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు వెల్లడించారు. అది కేవలం నకిలీ బెదిరింపు మాత్రమేనని నిర్ధారించారు. ఈ ఘటనపై ఇండిగో ఎయిర్‌లైన్స్ ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. "లక్నో-ఢిల్లీ విమానంలో భద్రతాపరమైన ముప్పును గుర్తించిన వెంటనే నియంత్రణ అధికారులకు సమాచారం అందించాం. ప్రయాణికుల భద్రతే మాకు అత్యంత ప్రాధాన్యత. ప్రయాణికులకు అవసరమైన సదుపాయాలను కల్పిస్తున్నాం" అని సంస్థ పేర్కొంది.ఈ ఆకస్మిక ఘటనతో ప్రయాణికులు గంటల పాటు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. చివరకు అది ఉత్తుత్తి బెదిరింపు మాత్రమేనని తేలడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అయితే, టాయిలెట్‌లో 'బాంబ్' అని రాసిన వ్యక్తిని గుర్తించేందుకు అధికారులు సమగ్ర దర్యాప్తు చేపట్టారు.

# వచ్చే వేసవిలోగా మేడిగడ్డ మరమ్మతు పనులు పూర్తి

**మొదటిపేజీ తరువాయి -** కొన్ని పరీక్షలకు ఇబ్బంది ఉంటుందని అంతకుముందే పరీక్షలు పూర్తయ్యేలా చర్యలు చేపట్టారు. కుంగిన మేడిగడ్డ బ్యారేజీతో పాటు సీపేజీ సమస్యను ఎదుర్కొన్న అన్నారం, సుందిళ్ల, బ్యారేజీల పునరుద్ధరణ, మరమ్మతులు చేపట్టడానికి పలు పరీక్షలను ఎన్‌డీఎస్ఏ సిఫార్సు చేసింది. పనులు జాప్యం చేయకుండా జూన్ ఆఖరులోగా పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కాంక్రీటు సాంద్రతను తెలుసుకునేందుకు చేసే క్రాస్ హోల్ సిస్మిక్ మెథడ్ పరీక్ష కూడా ఇంకా చేయాల్సి ఉంది. ఇందుకు అవసరమైన బోర్ హోల్స్ వేసే విషయమై ప్రాజెక్టు ఇంజినీర్లు ఎన్‌డీఎస్ఏ సాయం కోరగా ఎన్‌డీఎస్ఏ కేంద్ర జల సంఘానికి లేఖ రాసింది.2027 వేసవి నాటికి పునరుద్ధరణ పనులు పూర్తిచేసి తిరిగి వినియోగంలోకి తీసుకువస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. మేడిగడ్డ బ్యారేజీ వద్ద జరుగుతున్న సాంకేతిక పరిశోధనలు, హైడ్రాలజికల్ అధ్యయనాలు, జియోటెక్నికల్ పరీక్షలు, పునరుద్ధరణ ప్రణాళికల పురోగతిని మంత్రి పరిశీలించారు. జులై తొలి వారానికి అన్ని అధ్యయనాలు పూర్తిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు. ప్రాజెక్టు అకౌంటబిలిటీ కోసం జ్యుడిషియల్ కమిషన్, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీతో ఎంక్వైరీ, విజిలెన్స్ కమిషన్ ఎంక్వైరీ లాంటివి చేయించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. తమకు రాజకీయ దురుద్దేశం లేదని మరోమారు నిరూపించడానికి ఈ బ్యారేజీల పునరుద్ధరణ కార్యక్రమం మొదలు పెట్టామని వెల్లడించారు. ఎన్‌డీఎస్ఏ ఎన్ని టెస్టులు చేయమని చెప్పిందో వాటన్నింటినీ నిర్వహించి ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఈ సంవత్సరం నవంబరు, డిసెంబరులో పనులు మొదలు పెట్టి కేవలం ఒక్క వర్కింగ్ సీజన్‌లోనే పనులు పూర్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. 2027 వేసవి కాలంలో పనులు పూర్తి చేయాలనే టార్గెట్ పెట్టుకున్నామని వెల్లడించారు."ప్రాజెక్టు అకౌంటబిలిటీ కోసం జ్యుడిషియల్ కమిషన్, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీతో ఎంక్వైరీ, విజిలెన్స్ కమిషన్ ఎంక్వైరీ లాంటివి చేయించాం. మాకు రాజకీయ దురుద్దేశం లేదని మరోమారు నిరూపించడానికి ఈ బ్యారేజీల పునరుద్ధరణ కార్యక్రమం మొదలు పెట్టాం. ఎన్‌డీఎస్ఏ అన్ని టెస్టులు చేయమని చెప్పిందో వాటన్నింటినీ నిర్వహించి ముందుకు పోతున్నాం. నవంబరు, డిసెంబరులో పనులు మొదలు పెట్టి ఒక్క వర్కింగ్ సీజన్‌లోనే పనులు పూర్తి చేయాలని నిర్ణయించాం. 2027 వేసవి కాలంలో పనులు పూర్తి చేయాలనే టార్గెట్ పెట్టుకున్నామన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి, నీటిపారుదలశాఖ మంత్రి.బీఆర్ఎస్ తప్పుడు నిర్ణయాలు, నిర్మాణ లోపాల కారణంగానే మేడిగడ్డతో పాటు ఇతర బ్యారేజీలు తీవ్రంగా దెబ్బతిన్నాయని మంత్రి ఉత్తమ్ విమర్శించారు. భవిష్యత్తులో ఈ తరహా నష్టం పునరావృతం కాకుండా చర్యలు చేపడుతున్నామన్న ఉత్తమ్ రైతుల ప్రయోజనాలు, ప్రాజెక్టుల భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# మీనాక్షి రాజ్యసభ నామినేషన్ వివాదంపై సిట్ విచారణ జరిపించండి

**మొదటిపేజీ తరువాయి -** సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి అంశానికీ సిట్ దర్యాప్తులు ఏర్పాటు చేస్తోందని, అదే విధంగా ఆ పార్టీ నాయకురాలు మీనాక్షి నటరాజన్ రాజ్యసభ అభ్యర్థిత్వానికి సంబంధించిన వివాదంపైనా సిట్ విచారణ జరపాలని వ్యంగ్యం ప్రదర్శించారు.మీనాక్షి నటరాజన్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్‌లోనే కొందరు నాయకులు వ్యవహరించి ఉండవచ్చని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ అంశాన్ని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లింది కూడా కాంగ్రెస్ వర్గాలేనని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్‌లో ఉన్న అంతర్గత విభేదాలు, వర్గపోరాటాలే ఈ పరిస్థితులకు కారణమని పేర్కొన్నారు. పార్టీ ద్రోహులు ఎవరో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గుర్తించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వ పనితీరుపై కూడా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే ఉన్న హైదరాబాద్ నగర సమస్యలను పరిష్కరించకుండా భవిష్యత్ నగరాల పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం జరుగుతోం దన్నారు. తాజాగా కురిసిన వర్షాలతో నగరంలో ఏర్పడిన పరిస్థితులు ప్రభుత్వ వైఫల్యాన్ని బయటపెట్టాయని వ్యాఖ్యానించారు.అలాగే, కేంద్రం తీసుకురానున్న డీలిమిటేషన్ ప్రక్రియపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గేలా నిర్ణయాలు తీసుకుంటే బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు. దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు.



## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి ఐఎన్టియుసి డిమాండ్



**చౌటుప్పల్,జూన్12(తొలివార్త):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో నారాయణపురం మరియు చౌటుప్పల్ మండలాల భవన నిర్మాణ కార్మికుల నిరవధిక సమ్మె శిబిరాన్ని ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామ్ చందర్ సందర్శించి,సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యలను స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి,తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సమక్షంలో సమస్య పరిష్కారం చేయిస్తానని హామీ ఇచ్చారు.భవన నిర్మాణ కార్మికులందరూ పార్టీలకు అతీతంగా,సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా,సమైక్యంగా, కలిసికట్టుగా ఉండి ఉమ్మడి కార్యాచరణతో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య,ఐఎన్టీయూసీ చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాంద్ పాషా,ఐఎన్టీయూసీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్,చౌటుప్పల్ చిరు వ్యాపారుల అధ్యక్షులు బోదుల యాదగిరి,మరియు భవన నిర్మాణ కార్మికులు,మహిళా కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లో 8వ రోజుకు చేరుకున్న భవన నిర్మాణ కార్మిక సంఘం నిరవధిక సమ్మె

### ఆర్డిఓ,తహశీల్దార్లకు వినతి పత్రం అందజేసిన సంఘ సభ్యులు





చౌటుప్పల్,జూన్12 (తొలివార్త): రాష్ట్రంలో పెరిగిన నిత్యవసర వస్తువులకు అనుగుణంగా తమ రేట్లను సవరించాలని చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో చౌటుప్పల్,సంస్థాన్ నారాయణపురం మండలాల భవన నిర్మాణ కార్మికులు చేస్తున్న సమ్మె శుక్రవారానికి 8వ రోజు పూర్తి చేసుకుంది.ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు,కార్మికులు తమ డిమాండ్లను శుక్రవారం లిఖితపూర్వకంగా చౌటుప్పల్ ఆర్డీవో వి.శేఖర్ రెడ్డి మరియు తహశీల్దార్ బి.వీరబాయికి వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ..డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేసి,భవన నిర్మాణ కార్మికులకు న్యాయం చేయడానికి సహకరిస్తానని మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు గుణమోని రాములు,బొల్లమోని నరసింహ,చుక్క యాదయ్య,ఎర్నం శ్రీనివాస్,నెల్లికంటి నరసింహ,కలకుంట్ల శివకుమార్,ఎన్.సుంకయ్య ఒగ్గు యాదయ్య,కడప నరసింహ,కడుపు లింగస్వామి,పగిళ్ల రాజు,బక్క కిషన్,పిట్టల దుర్గయ్య,గజ్జల రాజు,నకిరేకంటి సుక్కయ్య, బిక్షపతి,రమణగోని వెంకటేశం,వీర రమేష్,నందగిరి వెంకటయ్య,ఎర్నం లింగస్వామి,దొనకొండ పాపయ్య,సుభాష్,అనమోని మల్లయ్య,సుభాన్,దొడ్డి వెంకటేశం,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు వెంటనే దుస్తులను అందించాలి.

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ డిమాండ్.




**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,జూన్ 12,తొలి వార్త ప్రతి నిధి :** సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని తెలుసుకోవడానికి నేడు జగద్గిరిగుట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సిపిఐ బృందం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకా రెండు రోజుల్లో పాఠశాలలు ప్రారంభమవుతున్నాయని కానీ నేటికీ ప్రభుత్వ పాఠశాల పిల్లలకు ప్రభుత్వం నుండి అందాల్సిన విద్యార్థుల యూనిఫాం అందలేదని, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బోధించడానికి జీవశాస్త్ర ఉపాధ్యాయుడు లేరని మరియు పారిశుద్ధ్య రక్షణ సమస్యలు ఉన్నాయని సందర్శనలో తెలిసిందని కావున ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ పాఠశాలలకు యూనిఫాంలు అందించి, తగిన బోధన సిబ్బంది ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి ఎం సహదేవరెడ్డి ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు సిపిఐ నాయకులు కృష్ణ శ్రీనివాస్ చారి యువజన నాయకులు కార్తీ క్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలు జర్నలిస్టుల పిల్లల చదువు కోసం ఫీజులో 50% రాయితీ ఇవ్వాలి: టిడబ్ల్యూజేఎఫ్



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,జూన్ 12,తొలి వార్త ప్రతి నిధి :** ప్రైవేట్ పాఠశాలలు జర్నలిస్టుల పిల్లల చదువు కోసం ఫీజులో 50% రాయితీ ఇవ్వాలని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం మేడ్చల్-మల్కాజిగిరి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో మాయొక్క జర్నలిస్టుల పిల్లలకు 2026-27 సంవత్సరాలకు ఫీజుల్లో 50% రాయితీ జిల్లా విద్యాధికారి (డి ఈ ఓ ) వినతిపత్రం అందజేశారు. టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి గడ్డమీది అశోక్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు దామర జగదీశ్వర్ గుప్తా, ఏ గోవిందరావు లు మాట్లాడుతూ.మేడ్చల్ జిల్లాలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని జర్నలిస్టుల పిల్లలకు ప్రతి విద్యా సంవత్సరం మాదిరిగా ప్రైవేట్ పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ కల్పిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం మన జిల్లాలో అనేక మంది జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాదాపు 80 శాతం జర్నలిస్టులు వేతనాలు లేక నెలవారీ ఆదాయం లేక తమ పిల్లలను చదివించుకోలేక, కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలకు ఫీజులు కట్టలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల పిల్లలకు 2026-27 విద్యా సంవత్సరాల్లో ప్రతి ప్రైవేట్ పాఠశాలలో 50% ఫీజు రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రత్యేక రాయితీ అమలు చేయాలని సూచించారు చేస్తున్నాం. రాబోయే 2026-27 విద్యా సంవత్సరం ఆరంభం అయ్యేనాటికి జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ అమలయ్యే విధంగా జీవో/సర్క్యులర్ జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూ జేఎఫ్ నాయకులు శివకుమార్, వీరేష్ ముదిరాజ్, సంజీవ్ కుమార్, శ్యాం ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలోనే హైదరాబాద్ బాగుండేది

### : కేటీఆర్ కి తమ సమస్యలను వివరించిన కొంపల్లి శ్వేతశుభం రెసిడెన్స్ వాసులు.



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,జూన్ 12,తొలి వార్త ప్రతి నిధి :** బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఆధ్వర్యంలో నంది నగర్ లోని వారి నివాసంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసిన కొంపల్లి సర్కిల్ శ్వేతా శుభం రెసిడెన్సి ఐటీ ఉద్యోగులు కాంగ్రెస్ పాలనలో వారు పడుతున్న అవస్థలను కేటీఆర్ కి వివరించారు.ఈ సందర్భంగా శ్వేతా శుభం రెసిడెన్స్ వాసులు, ఐటీ ఉద్యోగులు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోజు విడిచి రోజు త్రాగునీటి సరఫరాతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేవారిమని, ఇప్పుడు నాలుగు, ఐదు రోజులకు ఒకసారి లో ప్రెజర్ తో నీటి సరఫరా జరుగుతుందని తద్వారా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. అదేవిధంగా కాలనీలో బోయిన్పల్లి నుంచి సుచిత్ర, కొంపల్లి మీదుగా మేడ్చల్ వరకు చేపడుతున్న ఫ్లైఓవర్ పనులు గత సంవత్సరన్నర కాలంగా పూర్తిగా నిలిచిపోయాయని, ఈ విషయాన్ని ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అసెంబ్లీతోపాటు పలు వేదికలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించినా ప్రభుత్వంలో ఎటువంటి చలనం లేదని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం కొంపల్లి మీదుగా మేడ్చల్ వరకు చేపడతామన్న మెట్రో పనులు ఆరంభం కాకపోవడంతో హైదరాబాద్ రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ ఇబ్బందితో తీవ్ర అవస్థలు పడుతున్నామని విన్నవించారు. కొంపల్లి శ్వేతా శుభం రెసిడెన్స్ వాసుల సమస్యలపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందిస్తూ. మన బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేలాది కోట్ల రూపాయలతో మౌనిక వసతులను అభివృద్ధి చేస్తూ హైదరాబాద్ నగరానికి పెట్టుబడులను తీసుకువస్తూ ఎంతో అభివృద్ధి పరిచామని, కానీ నేటి ఈ ప్రభుత్వంలో మౌలిక వసతులను నిర్వహణ చేయలేని అద్వాన స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. శ్వేతా శుభం రెసిడెన్స్ వాసుల సమస్యల గురించి ప్రభుత్వంపై పోరాటం చేసైనా నిలిచిపోయిన ఫ్లైఓవర్ పనులను, త్రాగునీటి సరఫరా సమస్యతో పాటు మెట్రోను సాధిస్తామని హామీ ఇచ్చారు.

# జిల్లా మంత్రులు, ఎంపీలు ప్రభుత్వ అధికారులు సమీక్ష సమావేశంలో

### నియోజకవర్గ సాగునీటిపై ప్రస్తావించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**భద్రాద్రి జిల్లా జూన్ 12 (తొలి వార్త) :** ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో కొనసాగుతున్న ప్రధాన నీటిపారుదల ప్రాజెక్టుల పురోగతి, పెండింగ్ పనుల పూర్తి, సాగునీటి విస్తరణ లక్ష్యాలపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, నేతృత్వంలో గురువారం హైదరాబాద్‌లోని జలసౌధలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస రెడ్డి వాకిటి శ్రీహరి తో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు,పాల్గొన్నారు.సమావేశంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పురోగతి, సీతమ్మసాగర్ ప్రాజెక్టు, మున్నేరు-పాలేరు లింక్ కాలువ పనులతోపాటు భూసేకరణ, పునరావాసం (ఆర్అండ్ఆర్), అటవీ అనుమతుల అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రాజెక్టుల వారీగా పనుల ప్రస్తుత స్థితి, నిర్దేశిత లక్ష్యాలు, ఎదురవుతున్న సమస్యలపై అధికారుల, తో,సమీక్ష, నిర్వహించారు.సమీక్షా సమావేశం సందర్భంగా పినపాక నియోజకవర్గ పరిధిలోని పలు అంశాలను, త్రాగు నీటిపై, వ్యవసాయ సాగు నీటిపై, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంత్రులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. సమస్త రైతాంగానికి జీవనాడిగా నెలకొన్న సీతారామ ప్రాజెక్టు ద్వారా ప్రజలకు, రైతులకు సాగునీరు, త్రాగునీరు అందించే అంశాలను వివరించారు. అలాగే ప్రాజెక్టు నిర్మాణం, స్టోరేజ్ నిల్వల సామర్థ్యం వలన భూగర్భజలాలు పెరగడంతో ప్రస్తుతం ఉన్న పరిశ్రమలతో పాటు మరిన్ని నూతన ఉత్పాదక పరిశ్రమల ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని తెలిపారు.అలాగే,బూర్గంపహాడ్ మండల రైతాంగానికి జీవనాడిగా దోహదపడే దోమలవాగు ప్రాజెక్టు నిర్మాణ ప్రక్రియను,అశ్వాపురం మండలం పరిధిలోని మారెళ్లపాడు లిఫ్ట్



ఇరిగేషన్ నిర్మాణ అవసరతను, జరుగుతున్న రైట్ కెనాల్ నిర్మాణ పనులు, జరగాల్సిన లెఫ్ట్ కెనాల్ నిర్మాణ,ప్రతిపాదనలను, వివరించారు.అదేవిధంగా కరకగూడెం మండలంలోని పులుసుబొంత ప్రాజెక్టు నిర్మాణ ప్రక్రియ, తద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందించే ప్రణాళికను, మణుగూరు, పినపాక మండలాల్లోని అన్నారం, భూపతిరావుపేట లిఫ్ట్ ఏర్పాట్లపై చర్చిస్తూ నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతాలలో వరదల కారణంగా దెబ్బతిన్న పలు సప్టాలు, వంతెనల మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని,కోరారు.అదేవిధంగా..జాతీయ ప్రాజెక్టు పోలవరం నిర్మాణం వల్ల కలిగే ఆర్థిక, సామాజిక, భౌగోళిక ప్రభావాలను,వివరిస్తూ,శాస్త్రీయబద్ధంగా తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై ఉన్నతస్థాయి కమిటీకి విన్నవించారు. ప్రజలకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రానికి సమగ్రమైన నివేదికను అందించేలా చొరవ చూపాలని కోరారు.జరుగుతున్న నిర్మాణ పనులు, నూతన ప్రతిపాదనలపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ పనులు వేగవంతం అయ్యేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల పరిధిలోని కీలక నీటిపారుదల ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ సంక్షేమం, సాగునీటి విస్తరణ, నీటి వనరుల సమర్థ వినియోగం లక్ష్యంగా అన్ని ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కట్టుబడి ఉందని తెలిపారు.

## బీఎల్ఏ ల అవగాహన మరియు శిక్షణ సదస్సులో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్.



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,జూన్ 12,తొలి వార్త ప్రతి నిధి :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని కొంపల్లి ఎస్ఎన్ఆర్ గార్డెన్ లో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బిఎల్ఏ అవగాహన మరియు శిక్షణ సదస్సుకు స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ఈ బిఎల్ఎ శిక్షణ కార్యక్రమ ఇంచార్జ్ ఎం .ఏ ఫహీమ్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ పార్టీ బలోపేతనికి, ఎన్నికల ప్రక్రియ సమర్థ నిర్వహణలో బూత్ స్థాయి ఏజెంట్ల (బి ఎల్ ఏ ) పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నాను. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చాను, ప్రతి బూత్ స్థాయి లో ఉన్నటువంటి ఏజెంట్లు సర్ ( సార్ ) కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని నకిలీ ఓటర్ల తొలగించే విధంగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ బూత్ లెవెల్ ఆఫీసర్ తో కలిసి క్షేత్ర స్థాయి లో పనిచేయాలని పిలుపునిచ్చారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లి వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం లక్ష్యంగా పనిచేయాలన్నారు.ఈ శిక్షణ సదస్సులో స్థానిక ఇన్చార్జ్ హనుమంత్ రెడ్డి మరియు కుత్బుల్లాపూర్ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు భూపతి రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి, కిషోర్ రెడ్డి, మైపాల్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,స్థానిక డివిజన్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ ట్రాఫిక్ సిఐగా నందగిరి వెంకటేశం



**చౌటుప్పల్,జూన్12 (తొలివార్త):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు నూతన సిఐ గా మండల పరిధిలోని రెడ్డిబావి గ్రామానికి చెందిన నందగిరి వెంకటేశం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి 65పై పెరుగుతున్న వాహనాల రద్దీ కనుగుణంగా ట్రాఫిక్ నిర్వహణను మరింత పటిష్టం చేస్తామని తెలిపారు.ట్రాఫిక్ నిబంధనల అమలుపై ప్రత్యేక దృష్టి సారించి,రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని అన్నారు.ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులకు సూచించారు.ప్రతి ద్విచక్ర వాహనదారుడు విధిగా హెల్మెట్ ధరించాలని,ఫోర్ వీలర్ వాహనదారులు సీట్ బెల్టు ధరించి తమ తమ గమ్యాలకు సురక్షితంగా చేరుకోవాలని సూచించారు.అయితే చౌటుప్పల్ మండలానికి చెందిన నందగిరి వెంకటేశం చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిఐ గా బాధ్యతలు స్వీకరించడంతో స్థానికులు మరియు వారి స్వగ్రామమైన రెడ్డిబావి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## సారపాకలో ఘనంగా జలగం వెంగళరావు 27వ వర్ధంతి వేడుకలు



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు జూన్ 12 (తొలివార్త ) :** బూర్గంపాడు మండలం సారపాకలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు 27వ వర్ధంతి వేడుకలను బూర్గంపాడు మండల కాంగ్రెస్ కమిటీ, ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సారపాక ప్రధాన కూడలిలో జరిగిన కార్యక్రమంలో నాయకులు జలగం వెంగళరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జలగం వెంగళరావు ఉమ్మడి ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డగా గుర్తింపు పొందారని, జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. సారపాకలో భద్రాచలం పేపర్ బోర్డ్స్, మణుగూరులో భారజల కర్మాగారం, సింగరేణి సంస్థల అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 1973 నుంచి 1978 వరకు సమర్థవంతమైన పరిపాలన అందించి ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు మారం వెంకటేశ్వర్ రెడ్డి, బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ నేత పూలపెల్లి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వారాల వేణు, కాంగ్రెస్ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బి-బ్లాక్ అధ్యక్షుడు బెల్లంకొండ వాసుదేవరావు, ఇల్లంగి లాలయ్య, ధర్మావత్ రాంబాబు, యాకూబ్ పాషా, పాలకుర్తి ప్రభాకర్, భూక్య లక్ష్మణ్, కందుల అప్పారావు తదితరులు పాల్గొని జలగం వెంగళరావుకు ఘన నివాళులు అర్పించారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో గాయత్రి హోమం

### పూజా కార్యక్రమాలను నిర్వహించిన పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు





**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు జూన్ 12 (తొలివార్త ) :** భూర్గంపాడు శిశు మందిర్ పాఠశాలలో వేసవి సెలవులు తర్వాత పాఠశాలను తిరిగి తెరిచి, కొత్త విద్యా సంవత్సరాన్ని ప్రారంభించే సందర్భంగా, మొదటగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం చేసి అనంతరం గాయత్రి హోమం నిర్వహించారు. విద్యార్థుల విద్యాభ్యాసం, విజయవంతంగా కొనసాగాలని, జ్ఞానదాయిని శ్రీ సరస్వతీ మాత ఆశీస్సులు లభించాలని, ఆకాంక్షిస్తూ పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా 12-06-2026, శుక్రవారం ఉదయం 9:00 గంటలకు శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన, గాయత్రీ హోమం, శ్రీ సరస్వతీ మాత పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమం ను, గాయత్రి హోమంను పాఠశాల అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్, భవానీ దంపతులచే, పురోహితులు ఓరుగంటి సురేష్ కుమార్ వేద మంత్రాల నడుమ నిర్వహించారు. పాఠశాలకు, పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు, కమిటీ వారికి, ఆచార్య బృందం కు, అందరికీ మంచి జరగాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ను నిర్వహించాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దిగవల్లి రాజేశ్వరరావు (ఐటీసీ రిటైర్డ్ ఎంప్లాయీ), పాఠశాల అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్, వై. వెంకటేశ్వర్లు (బియంయస్), యలగల కామేశ్వరరావు, పాఠశాల కోశాధికారి పొదిలి హిమవంతు, గోవర్ధన్, ప్రమీల, ఓరుగంటి సురేష్ కుమార్, తాయారమ్మ, ప్రధాన ఆచార్యులు, ఆచార్య బృందం, అలాగే తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


# ఇంటర్ పాసైన మాజీ మావోయిస్టు దేవ్‌జీ

**ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల్లో దేవ్‌జీ ఉత్తీర్ణత**

**34 ఏళ్ల తర్వాత రాసినా తెలుగులో 72 మార్కులు**

**కొద్దిరోజుల క్రితమే తెలుగు పరీక్షకు హాజరైన దేవ్‌జీ**

**ఇటీవలే లాసెట్‌లో 349వ ర్యాంకు**



లాసెట్ ప్రవేశ పరీక్షలో సత్తాచాటిన మాజీ మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి ఇటీవల వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన పేరు మరోసారి తెరపైకి వచ్చింది. దేవ్‌జీ ఇంటర్‌లో ఉత్తీర్ణత సాధించారు. వివరాల్లోకి వెళితే, జగిత్యాల జిల్లాలోని కోరుట్లకు చెందిన తిప్పిరి తిరుపతి 1980-82లో కోరుట్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ (ఎంపీసీ గ్రూపు) చదివారు. అప్పట్లో ఆర్ఎస్‌యూ(రాడికల్ స్టూడెంట్ యూనియన్) భావజాలానికి ఆకర్షితుడై అందులో చేరారు. ఈ క్రమంలోనే ఇంటర్ సెకండ్ ఇయర్ తెలుగు పరీక్ష రాయలేక పోయారు. అది మినహా మిగిలిన సబ్జెక్టుల్లో ఆయన ఉత్తీర్ణులయ్యారు. సుదీర్ఘ కాలం పాటు అజ్ఞాతంలో ఉన్న దేవ్‌జీ ఇటీవల పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ క్రమంలోనే ఆయన ఇంటర్‌ను పూర్తి చేయాలని భావించారు. ఇందుకోసం పరీక్షకు హాజరయ్యేందుకు ఇంటర్ బోర్డు నుంచి అనుమతిని కూడా పొందారు. తెలుగు పరీక్షను రాశారు. తాజాగా విడుదలైన ఫలితాల్లో ఆయన తెలుగు సబ్జెక్టులో 72 మార్కులను సాధించారు. మొత్తం 614 మార్కులతో ఆయన ఇంటర్ పాస్ అయ్యారు. 34 ఏళ్ల తర్వాత పరీక్ష రాసినా ఆయనకు తెలుగులో 72 మార్కులు రావడం గమనార్హం. ఇటీవలే ఆయన లాసెట్‌లో మంచి ర్యాంకు కూడా సాధించిన విషయం తెలిసిందే.దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి న్యాయవాద వృత్తిలో కొనసాగాలనుకుంటున్నారు. ఇందుకోసం ఇటీవల ఐదేళ్ల న్యాయవాద విద్య కోర్సు ప్రవేశ పరీక్షలను(లాసెట్) రాశారు. ఆ రిజల్ట్స్ ఇటీవలే విడుదల కాగా, దేవ్‌జీ 57 మార్కులు సాధించి 349 ర్యాంకును సాధించారు. సుమారు 34 ఏళ్ల తర్వాత మళ్లీ కలంపట్టిన దేవ్‌జీ ప్రతిభను పలువురు ప్రశంసించారు. లాసెట్‌లో మంచి ర్యాంకు సాధించినందుకు ఆయనను అభినందించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆయన పోలీసులకు లొంగిపోయిన విషయం తెలిసిందే.జగిత్యాల జిల్లాలోని కోరుట్ల ప్రాంతానికి చెందిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ ఇంటర్మీడియట్ వరకూ చదువుకున్నారు. తర్వాత 1980 దశకంలో నాటి పీపుల్స్‌వార్ కార్యక్రమాల పట్ల ఆసక్తుడై ఉద్యమంలో చేరారు. అప్పట్లో జగిత్యాల జైత్రయాత్రతో ఉత్తర తెలంగాణలో ఉవ్వెత్తున ఎగసిపడిన ఉద్యమ ప్రభావంతో అప్పుడు ఆయన అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. చదువును మధ్యలోనే వదిలేసి దేవ్‌జీ రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ భావజాలానికి (ఆర్ఎస్‌యూ) ఆకర్షితు డయ్యారు.అనంతరం ఉద్యమంలో ప్రవేశించారు. మూడు దశాబ్దాల కాలం పాటు అజ్ఞాతంలో ఉన్నారు. మావోయిస్టు పార్టీలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ ప్రభావంతో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ కీలక నాయకులు ఒక్కొక్కరిగా ఎన్‌కౌంటర్లలో మృతి చెందడం, మావోయిస్టు పార్టీ బలహీనపడటంతో కొద్ది రోజుల క్రితమే ఆయన మరికొంతమంది మావోయిస్టులతో కలిసి జనజీవన స్రవంతిలో కలిశారు.తెలుగు, గోండి, హిందీ భాషల్లో దేవ్‌జీ అనర్గళంగా మాట్లాడగలరు. దేవ్‌జీ, సుదర్శన్, సంజీవ్, కుమ్మదాదా అనే ఇతర పేర్లతో కూడా చలామణి అయ్యారు. దేవ్‌జీ మొదట్లో గడ్చిరోలి ప్రాంతంలో దళ సభ్యుడిగా చేరారు. అనంతరం ఏరియా, డివిజినల్ కమాండర్‌గా పలు పదవుల్లో పని చేశారు. దండకారణ్యం ప్రాంతాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2001లో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ, సెంట్రల్ మిలిటరీ కమిషన్‌కు ఇన్‌ఛార్జిగానూ తిప్పిరి తిరుపతి పని చేశారు. కీలకమైన సెంట్రల్ రీజినల్ బ్యూరో (సీఆర్‌బీ)కు దేవ్‌జీ మార్గదర్శకత్వం వహించారు. పొలిట్ బ్యూరోలో సభ్యుడిగానూ ఉన్నారు.

# బంగ్లాలో రాముడి భారీ విగ్రహ నిర్మాణానికి బ్రేక్

**ఇస్లామిక్ అతివాదుల ఒత్తిడే కారణమా**

**ప్రపంచంలోనే అతిపెద్ద రాముడి విగ్రహ నిర్మాణం నిలిపివేత**

**ఇస్లామిక్ సంస్థల ఒత్తిడి కారణమని ఆరోపణలు**

**ఆందోళన వ్యక్తం చేసిన తస్లీమా నస్రీన్**

**బంగ్లాలో హిందూ మైనారిటీల భద్రతపై చర్చ**

**మత స్వేచ్ఛపై ప్రశ్నలు**



బంగ్లాదేశ్‌లో నిర్మాణంలో ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద శ్రీరాముడి విగ్రహ పనులను అక్కడి అధికారులు నిలిపివేశారు. గైబాంధా జిల్లాలోని పలాష్‌బారి ప్రాంతంలోని శ్రీశ్రీ రాధా గోవింద, కాళీ ఆలయ ప్రాంగణంలో ఈ భారీ విగ్రహాన్ని నిర్మిస్తున్నారు. అయితే స్థానిక ఇస్లామిక్ సంస్థలు, మత ఛాందసవాద గ్రూపుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతో నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించినట్లు ఆలయ నిర్వాహకులు ప్రకటించారు.ఈ నిర్ణయం బంగ్లాదేశ్‌లోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా చర్చనీయాంశమైంది. ముఖ్యంగా అక్కడి హిందూ మైనారిటీల హక్కులపై మరోసారి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. విగ్రహ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ కొన్ని మతపరమైన సంస్థలు నిరసనలు చేపట్టడం, కఠిన వ్యాఖ్యలు చేయడం వల్ల పరిస్థితి ఉద్రిక్తంగా మారినట్లు స్థానిక మీడియా వెల్లడించింది.ప్రవాస బంగ్లాదేశ్ రచయిత్రి, మానవ హక్కుల కార్యకర్త తస్లీమా నస్రీన్ ఈ పరిణామాన్ని తీవ్రంగా ఖండించారు. "బంగ్లాదేశ్‌లో లక్షలాది మసీదులు ఉన్నాయి. కొత్త వాటి నిర్మాణం కూడా కొనసాగుతోంది. అలాంటప్పుడు ఒకే ఒక్క రామాలయం లేదా రాముడి విగ్రహ నిర్మాణంపై ఎందుకు ఇంత వ్యతిరేకత" అని ప్రశ్నించారు. మత స్వేచ్ఛ అందరికీ సమానంగా వర్తించాలని, అది కేవలం మెజారిటీ వర్గానికే పరిమితం కాకూడదని ఆమె పేర్కొన్నారు. పలాష్‌బారి ప్రాంతంలో గతంలో హిందూ దేవాలయాలపై దాడులు, విగ్రహాల ధ్వంసం జరిగిన ఘటనలను గుర్తు చేసిన తస్లీమా నస్రీన్ తాజా పరిణామం హిందూ మైనారిటీల భద్రతపై మరింత ఆందోళన కలిగిస్తోందన్నారు. ఇండోనేషియా, యూఏఈ, మలేషియా, ఒమన్ వంటి ముస్లిం మెజారిటీ దేశాల్లో కూడా భారీ హిందూ దేవాలయాలు ఉన్నాయని, అక్కడ వాటిని ఎవరూ దేశానికి ముప్పుగా చూడరని ఆమె వ్యాఖ్యానించారు.ఇదే సమయంలో బంగ్లాదేశ్ పత్రిక 'బ్లిట్జ్' సంపాదకుడు సలాహుద్దీన్ షోయబ్ చౌధురి కూడా ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక జిహాదీ, ఇస్లామిక్ అతివాద గ్రూపుల నిరసనల కారణంగానే రాముడి విగ్రహ నిర్మాణాన్ని నిలిపివేసినట్లు ఆయన ఆరోపించారు.

# ఆ ఒక్క నిర్ణయం.. భారత ఫుట్‌బాల్‌ను దశాబ్దాలు వెనక్కి నెట్టిందా

**76 ఏళ్ల నాటి చారిత్రక తప్పిదంపై చర్చ!**

**1950 ఫిఫా వరల్డ్ కప్‌కు అర్హత సాధించిన భారత జట్టు**

**పాల్గొనే అవకాశాన్ని తిరస్కరించిన ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్**

**భారత ఫుట్‌బాల్ స్వర్ణయుగంపై చెరగని చారిత్రక మచ్చ**

**ప్రస్తుత వరల్డ్ కప్ నేపథ్యంలో మళ్లీ తెరపైకి వచ్చిన పాత గాయం**




ప్రపంచవ్యాప్తంగా 2026 ఫిఫా వరల్డ్ కప్ సందడి మొదలైన నేపథ్యంలో భారత ఫుట్‌బాల్ చరిత్రలోని ఒక కీలక ఘట్టం మరోసారి చర్చనీయాంశంగా మారింది. అదే, 1950లో బ్రెజిల్‌లో జరిగిన ఫిఫా వరల్డ్ కప్‌కు భారత జట్టు అర్హత సాధించినా, ఆ టోర్నమెంట్‌లో పాల్గొనలేకపోవడం. ఈ చారిత్రక తప్పిదం వల్ల, అప్పటి భారత ఫుట్‌బాల్ స్వర్ణయుగానికి కేంద్రంగా ఉన్న హైదరాబాద్‌కు చెందిన ఎందరో ప్రతిభావంతులైన ఆటగాళ్లు ప్రపంచ వేదికపై తమ సత్తా చాటే అవకాశాన్ని కోల్పోయారు.1950 వరల్డ్ కప్‌కు ఆసియా నుంచి జపాన్, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా, బర్మా వంటి దేశాలు రెండో ప్రపంచ యుద్ధం అనంతర పరిణామాల కారణంగా తప్పుకోవడంతో, భారత జట్టుకు అప్రయత్నంగా అర్హత లభించింది. స్వీడన్, ఇటలీ, పరాగ్వేలతో కూడిన గ్రూప్-3లో భారత్‌కు చోటు దక్కింది. ఆ సమయంలో పరాగ్వేపై భారత్ గెలిచే అవకాశాలు మెరుగ్గా ఉండటంతో తర్వాతి దశకు చేరుకునేందుకు మార్గం సుగమంగానే కనిపించింది.అయితే, ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (ఏఐఎఫ్ఎఫ్) ఈ అరుదైన ఆహ్వానాన్ని తిరస్కరించింది. ప్రయాణ ఖర్చులు, తగినంత సన్నద్ధత లేకపోవడం, జట్టు ఎంపికలో సమస్యలు, ఒలింపిక్స్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలనే ఆలోచన వంటి కారణాలను చూపింది. ఆటగాళ్లు బూట్లు లేకుండా ఆడటం వల్లే వెళ్లలేదనే ప్రచారం ఉన్నప్పటికీ, అది ప్రధాన కారణం కాదని చరిత్రకారులు స్పష్టం చేస్తున్నారు. కెప్టెన్ సైలెన్ మన్నాతో సహా ఆటగాళ్లు బూట్లతో ఆడేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పినప్పటికీ, ఏఐఎఫ్ఎఫ్ నిర్ణయం మారలేదు. ఫిఫా ప్రయాణ ఖర్చుల్లో సింహభాగాన్ని భరిస్తామని హామీ ఇచ్చినా ఫలితం లేకుండా పోయింది.ఈ నిర్ణయం ముఖ్యంగా హైదరాబాద్ ఫుట్‌బాల్‌కు తీరని నష్టాన్ని మిగిల్చింది. అప్పట్లో భారత ఫుట్‌బాల్‌కు కోచ్ సయ్యద్ అబ్దుల్ రహీమ్ నేతృత్వంలో హైదరాబాద్ నగరమే ఒక నర్సరీగా ఉండేది. కేపీ ధన్‌రాజ్, సయ్యద్ ఖ్వాజా అజీజ్-ఉద్-దిన్, జీఎస్ లాయక్, అబ్దుల్ లతీఫ్, నూర్ మహమ్మద్ వంటి ఎందరో మేటి ఆటగాళ్లు హైదరాబాద్ నుంచి జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. రహీమ్ శిక్షణలోనే 1951లో జరిగిన ఆసియా క్రీడల్లో భారత జట్టు ఫైనల్‌లో ఇరాన్‌ను 1-0 తేడాతో ఓడించి స్వర్ణ పతకం సాధించింది. అలాంటి స్వర్ణయుగంలో ఉన్న జట్టు, వరల్డ్ కప్ ఆడలేకపోవడం భారత ఫుట్‌బాల్ అభిమానులకు ఇప్పటికీ ఓ పీడకలగానే మిగిలిపోయింది.ఆ తర్వాత భారత్ మళ్లీ ఏనాడూ ఫిఫా వరల్డ్ కప్‌కు అర్హత సాధించలేకపోయింది. కానీ, ఒకప్పుడు మనతో పాటే ఉన్న జపాన్, ఇరాన్ వంటి ఆసియా దేశాలు ప్రపంచ ఫుట్‌బాల్‌లో తమకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకున్నాయి. ప్రస్తుతం 48 జట్లతో, బిలియన్ల కొద్దీ ప్రేక్షకుల ఆదరణతో సాగుతున్న ఈ మెగా టోర్నమెంట్‌ను చూస్తున్నప్పుడు, 1950లో మనం వదులుకున్న ఆ అవకాశం ఎంత విలువైందో అర్థమవుతుంది. ఆ ఒక్క నిర్ణయం జరగకపోయి ఉంటే, భారత ఫుట్‌బాల్ చరిత్ర మరోలా ఉండేదేమోనన్న ఆవేదన క్రీడాభిమానుల్లో నేటికీ సజీవంగానే ఉంది.

# తెలంగాణలో పలు జిల్లాలకు వర్ష సూచన

**నైరుతి రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రంలో గత మూడు రోజులుగా వర్షాలు**

**నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం**

**వర్షాల రాకతో వేడి నుంచి ఉపశమనం పొందుతున్న ప్రజలు**



నైరుతి రుతుపవనాల ప్రభావంతో గత మూడు రోజులుగా తెలంగాణలో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. మధ్యాహ్న సమయాల్లో అక్కడక్కడా ఎండ తీవ్రత కనిపిస్తున్నప్పటికీ, వాతావరణంలో వస్తున్న ఆకస్మిక మార్పుల వల్ల అనేక ప్రాంతాల్లో మబ్బులు పట్టి వర్షాలు పడుతున్నాయి.వాతావరణ నిపుణుడు, వెదర్ మ్యాన్ బాలాజీ తెలిపిన వివరాల ప్రకారం, ఈరోజు కూడా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కుమురం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జగిత్యాల జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది.మరోవైపు, రుతుపవనాల రాకతో తీవ్రమైన వేసవి ఎండలు, ఉక్కపోతతో అల్లాడుతున్న తెలంగాణ ప్రజలకు పెద్ద ఉపశమనం లభించింది. పలు ప్రాంతాలలో వాతావరణం ఆహ్లాదకరంగా మారడమే కాకుండా, అప్పుడప్పుడు కురుస్తున్న జల్లులు ఉపశమనాన్ని కలిగిస్తున్నాయి.

## అంగన్ వాడి కేంద్ర భవనం అద్దెకు సహకరించిన సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్

**సంవత్సర కాలానికి అద్దె చెల్లించిన నిరంజన్ గౌడ్**



**చౌటుప్పల్,జూన్12(తొలివార్త):** చౌటుప్పల్ మండల పరిధి దండు మల్కాపురం గ్రామ అంగన్వాడీ కేంద్రం-4 అద్దె భవనంలో నిర్వహిస్తున్న నేపథ్యంలో గ్రామసభలో సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్ ఇచ్చిన హామీ మేరకు ఆ భవనానికి అద్దె జనవరి-2026 నుండి డిసెంబర్-2026 వరకు నెలకు రూ1,000 చొప్పున సంవత్సర కాలానికి అయ్యే అద్దె 12,వేల రూపాయలను శుక్రవారం అంగన్ వాడి టీచర్ కు అందజేశారు.ఈ సందర్భంగా అంగన్ వాడి టీచర్,సిబ్బంది మరియు చిన్నారుల తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు సర్పంచ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు





**నూతనకల్ జూన్ 12 (తొలి వార్త) :** తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ మునుముందు మంచి ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు మండలంలో పార్టీ బలోపేతానికి ప్రజా సమస్యల పరిష్కారానికి నాగం సుధాకర్ రెడ్డి చేస్తున్న కృషిని వాళ్ళు కొనియాడారు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కట్ట మల్లారెడ్డి నకీరకంటి వెంకన్న సర్పంచులు గుగులో కృష్ణ నాయక్ జటంగి గణేష్ యాదవ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పశువుల అశోక్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వోల్కా సైదులు యాదవ్ మండల కాంగ్రెస్ నాయకులు జహంగీర్ బద్దం ప్రశాంత్ రెడ్డి బంటు బద్రి క్రాంతి దేవరకొండ సాయి గురుకులపల్లి గణేష్ బండపల్లి మహేష్ వీరన్న కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై బీఎల్ఏలకు అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాద్రి జిల్లా జూన్ 12 (తొలి వార్త) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్, కార్యక్రమంపై బూత్ లెవల్ ఏజెంట్లు, బిఎల్ఎ, కు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమం భద్రాచలంలోని తెలంగాణ టూరిజం హరిత హోటల్‌లో జరగనుంది. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, బీఎల్ఏల బాధ్యతలు, ఓటర్ల నమోదు, తొలగింపులు, మార్పులు, అభ్యంతరాల పరిష్కార విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోట దేవి ప్రసన్న టీపీసీసీ సూపర్ ట్రైనర్ కోఆర్డినేటర్ గరిసెల సురేందర్ ముదిరాజ్ హాజరు అయ్యారు.ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు చురుకైన పాత్ర పోషించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే దిశగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని నాయకులు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనం కృష్ణ, ఉప సర్పంచ్ రత్నం కవిత, వార్డు మెంబర్లు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, 179 బూత్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఎంపీలకు మంత్రి లోకేశ్ దిశానిర్దేశం

**ఏపీ ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేయాలని సూచన**

**కొత్తగా ఎన్నికైన రాజ్యసభ సభ్యులతో మంత్రి నారా లోకేశ్ భేటీ**

**చింతకాయల విజయ్, సాన సతీశ్, భాష్యం రామకృష్ణకు అభినందనలు తెలిపిన లోకేశ్**

**పార్లమెంటులో ఏపీ ప్రజల వాణిని బలంగా వినిపించాలని సూచన**

**కేంద్ర, రాష్ట్రాల మధ్య వారధిగా పనిచేసి అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్ష**



ఆంధ్రప్రదేశ్ ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ రాష్ట్రం నుంచి కొత్తగా ఎన్నికైన రాజ్యసభ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీలు చింతకాయల విజయ్, సాన సతీశ్, భాష్యం రామకృష్ణలను ఆయన అభినందించారు. పార్లమెంటులో ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున బలమైన గొంతుకగా నిలవాలని వారికి దిశానిర్దేశం చేశారు.ఈ భేటీకి సంబంధించిన వివరాలను లోకేశ్ తన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పంచుకున్నారు. "కొత్తగా ఎన్నికైన రాజ్యసభ సభ్యులను కలవడం సంతోషంగా ఉంది. వారికి నా అభినందనలు తెలిపాను. రాష్ట్ర ప్రయోజనాల కోసం పార్లమెంటులో గట్టిగా గళం వినిపించాలని కోరాను" అని ఆయన పేర్కొన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వారధిగా పనిచేస్తూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, ప్రగతికి తోడ్పడాలని ఎంపీలకు లోకేశ్ సూచించారు. రాష్ట్ర ఆకాంక్షలకు అనుగుణంగా వారు సమర్థవంతంగా పనిచేస్తారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. వారి పదవీకాలం దిగ్విజయంగా, ప్రభావవంతంగా సాగాలని ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

# మీరు చిరంజీవిలా బంగీ జంపింగ్ చేయాలనుకుంటున్నారా.. మన దేశంలో బెస్ట్ ప్లేసెస్ ఇవే..





రోటీన్ లైఫ్ బోర్ కొడుతోంది.. డిఫరెంట్ గా జీవితంలో కొంత సమయం అయినా గడపాలని కోరుకుంటున్నారా... ఉత్తేజకరమైన సంఘటనలను అనుభవించాలనుకుంటే.. భారతదేశంలో మీకు అనువైన ప్రదేశాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా ధైర్యసాహస కార్యక్రమాలను ఇష్టపడేవారు బంగీ జంపింగ్ చేయాలనీ భావిస్తారు. అటువంటి వారు మన దేశంలో ఈ ప్రదేశాలను తప్పక సందర్శించాలి. ఇవి మీ ప్రయాణ ఆనందాన్ని రెట్టింపు చేస్తాయి. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలనుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలనుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు.భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది. భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది.రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు. రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు.లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు. లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు.గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది. గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది.బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు. బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు.గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది.



# ఈ టీ మీ ఆరోగ్యానికి సహజ సంజీవని.. ఉదయాన్నే తాగితే ఆ వ్యర్థాలన్నీ బయటకు

'సుగంధ ద్రవ్యాల రాణి'గా పిలవబడే ఏలకులు కేవలం వంటకాలకు రుచిని జోడించడమే కాకుండా, ఆరోగ్యానికి అమృతంలా పనిచేస్తాయి. పురాతన కాలం నుండి సాంప్రదాయ వైద్యంలో ఉపయోగించబడుతున్న ఈ సుగంధ ద్రవ్యం, టీ రూపంలో తీసుకుంటే శరీరాన్ని శుద్ధి చేసి, నోటి ఆరోగ్యం నుండి గుండె, కాలేయం వరకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఏలకుల టీ తయారీ విధానం, దాని అద్భుతమైన ఆరోగ్య లాభాలను తెలుసుకుని, మీ రోజువారీ జీవనంలో ఈ సహజ సంజీవనిని చేర్చుకోండి యాలకులను 'సుగంధ ద్రవ్యాల రాణి'గా పిలుస్తారు. ఇది భారతదేశం, శ్రీలంక మధ్య అమెరికాలో ఎక్కువగా సాగు చేస్తుంటారు. పురాతన కాలం నుండి వంట సాంప్రదాయ వైద్యంలో దీనిని ఉపయోగిస్తున్నారు. ఇది దాల్చిన చెక్క, జాజికాయ, లవంగాలు అల్లం వంటి వేడిని కలిగించే లక్షణాలను కలిగి ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న తీపి రుచికరమైన వంటకాలకు రుచిని జోడిస్తుంది. అంతేకాదు ఈ కింది ప్రయోజనాలను కూడా చేకూరుస్తుంది.

### నోటి ఆరోగ్యానికి వరం

ఏలకుల టీ నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది నోటి దుర్వాసనను తొలగించి, శ్వాసను తాజాగా, సుగంధంగా ఉంచుతుంది. యాంటీ బాక్టీరియల్ గుణాలు నోటిలో బ్యాక్టీరియా వృద్ధిని అడ్డుకుంటాయి, దంతాలు, చిగుళ్ల సమస్యలను తగ్గిస్తాయి.

### జీర్ణక్రియ సమస్యలకు పరిష్కారం

ఈ టీ జీర్ణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. అజీర్ణం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించి, ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. భోజనం తర్వాత ఒక కప్పు టీ తాగితే కడుపు తేలికగా అనిపిస్తుంది.



### శరీర శుద్ధి, రోగనిరోధక శక్తి

ఏలకుల్లోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను నియంత్రించి, కణాల నష్టాన్ని తగ్గిస్తాయి. ఈ టీ శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్‌ను తొలగించి, కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు రోగనిరోధక శక్తిని పెంచి, జలుబు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి.

### బరువు నియంత్రణ, గుండె ఆరోగ్యం

ఏలకుల టీ జీవక్రియను వేగవంతం చేసి, శరీరంలోని అదనపు కొవ్వును కరిగిస్తుంది, బరువు నియంత్రణకు సహాయపడుతుంది. అధిక పొటాషియం కంటెంట్ రక్తపోటును తగ్గించి, రక్తనాళాల ఒత్తిడిని నియంత్రిస్తుంది. రోజూ ఒక కప్పు టీ తాగడం హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

### మానసిక ప్రశాంతతకు సహాయం

ఏలకుల టీ మనసును ప్రశాంతంగా ఉంచుతుంది. ఒత్తిడి, ఆందోళనతో బాధపడేవారికి ఇది సహజ ఉపశమనం అందిస్తుంది. హార్మోన్ల సమతుల్యతను కాపాడి, మానసిక సంతోషాన్ని పెంచుతుంది.

### జాగ్రత్తలుజి

ఏలకులు వేడి స్వభావం కలిగి ఉంటాయి కాబట్టి, అతిగా తీసుకోవడం వల్ల అసౌకర్యం కలగవచ్చు.

గర్భిణీ స్త్రీలు, దీర్ఘకాల వ్యాధులతో బాధపడేవారు వైద్య సలహా తీసుకోవాలి.

అలెర్జీలు ఉన్నవారు తక్కువ మోతాదుతో ప్రారంభించి, శరీర స్పందనను పరిశీలించాలి.

# పెళ్లిళ్ల స్పెషల్ నోరూరించే గుమ్మడి వడియాలు.. రుచిగా పెట్టే సులభమైన విధానం!



ఎండాకాలం వచ్చిందంటే చాలు, ప్రతి తెలుగు ఇంటి వాకిలిలోనూ కనిపించే ఒక ప్రత్యేకమైన దృశ్యం గుమ్మడి వడియాలు. బంగారు వర్ణంలో మెరిసే ఈ చిన్న చిన్న ముక్కలు కేవలం రుచికరమైనవే కాదు, మన సంస్కృతిలో ఒక భాగం కూడా. మరి ఈ గుమ్మడి వడియాలను ఈజీగా పక్కా కొలతలతో ఎలా పెట్టుకోవాలి... తయారీ విధానం వంటివి చదివేయండి.. గుమ్మడి వడియాలంటే ఇష్టపడని వారుండరు. ఎండాకాలంలో చేసుకునే నిల్వ ఆహారాల్లో వీటని కచ్చితంగా చేర్చుతుంటారు. ఈ వడియాలను కూరల్లో, పులుసుల్లో వేసుకుంటే ప్రత్యేకమైన రుచి వస్తుంది. మరి, గుమ్మడి వడియాలు టేస్టీగా ఎలా పెట్టాలో తెలుసుకుందాం రండి.

### కావలసిన పదార్థాలు:

గుమ్మడికాయ 1 (సుమారు 1 కిలో) బియ్యప్పిండి 1 కప్పు (లేదా మీ గుమ్మడి తురుము యొక్క పరిమాణానికి తగినంత) పచ్చిమిర్చి 2-3 (మీ రుచికి తగినట్లు) అల్లం చిన్న ముక్క (ఒక ఇంచు) జీలకర్ర 1 టీస్పూన్ ఉప్పు రుచికి తగినంత నూనె వడియాలు పెట్టడానికి (ఆప్షనల్)

### తయారీ విధానం:

ముందుగా గుమ్మడికాయను శుభ్రంగా కడిగి, దాని తొక్క తీసేయాలి. లోపలి గింజలు, మెత్తటి గుజ్జును పూర్తిగా తొలగించాలి. గుమ్మడికాయను తురుము పీటతో పలుకుగా తురుముకోవాలి. మరీ మెత్తగా కాకుండా కొంచెం బరకగా ఉంటే వడియాలు రుచిగా ఉంటాయి. తురిమిన గుమ్మడి తురుమును ఒక పలుచని కాటన్ గుడ్డలో వేసి గట్టిగా పిండి నీరంతా తీసివేయాలి. ఇది చాలా ముఖ్యమైన దశ. నీరు ఉంటే వడియాలు సరిగ్గా ఎండవు మరియు పాడైపోయే అవకాశం ఉంది.ఒక పెద్ద గిన్నెలో పిండిన గుమ్మడి తురుము వేయాలి. అందులో బియ్యప్పిండి, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, తురిమిన అల్లం, జీలకర్ర రుచికి తగినంత ఉప్పు వేయాలి. ఈ పదార్థాలన్నింటినీ బాగా కలపాలి. పిండి గుమ్మడి తురుముతో కలిసి ముద్దలాగా రావాలి. అవసరమైతే కొద్దిగా బియ్యప్పిండిని కలుపుకోవచ్చు, కానీ మరీ ఎక్కువ పిండి వేయడం వల్ల గుమ్మడి రుచి తగ్గిపోతుంది.

### వడియాలకు ప్రిపరేషన్:

ఒక ప్లాస్టిక్ షీట్ లేదా శుభ్రమైన కాటన్ గుడ్డను ఎండలో వేయాలి. మీ చేతులకు కొద్దిగా నూనె రాసుకొని (లేదా నూనె లేకుండానే), తయారుచేసిన మిశ్రమం నుండి చిన్న చిన్న ఉండలుగా తీసుకుని వడియాల ఆకారంలో ఒత్తుకోవాలి. మీకు నచ్చిన ఆకారంలో (చిన్నవి లేదా పెద్దవి) పెట్టుకోవచ్చు. కొందరు గుండ్రంగా పెడతారు, మరికొందరు కొంచెం పొడవుగా పెడతారు. పెట్టిన వడియాలను నేరుగా ఎండలో 2-3 రోజుల పాటు బాగా ఎండబెట్టాలి. ప్రతిరోజూ ఒకసారి వాటిని తిప్పుతూ ఉండాలి, అప్పుడే అన్ని వైపులా సమానంగా ఎండిపోతాయి. వడియాలు గట్టిగా, పూర్తిగా పొడిబారే వరకు ఎండబెట్టాలి. వడియాలు పూర్తిగా ఎండిపోయిన తర్వాత వాటిని ఒక గాలి చొరబడని డబ్బాలో లేదా కవర్లో నిల్వ చేసుకోవాలి. ఇలా నిల్వ చేసుకుంటే చాలా కాలం పాటు తాజాగా ఉంటాయి.

### రుచి కోసం మరికొన్ని చిట్కాలు:

మీరు కావాలంటే కొద్దిగా ఇంగువ కూడా కలపవచ్చు. ఇది వడియాలకు మంచి సువాసనను ఇస్తుంది.

కొంతమంది కొత్తిమీర లేదా కరివేపాకు కూడా సన్నగా తరిగి కలుపుతారు.

పచ్చిమిర్చికి బదులుగా కొద్దిగా కారం కూడా వేసుకోవచ్చు.

ఇలా చేస్తే మీ గుమ్మడి వడియాలు చాలా రుచిగా వస్తాయి. వీటిని వేయించుకొని నేరుగా తినవచ్చు లేదా కూరల్లో, పులుసుల్లో వేసుకొని ఆస్వాదించవచ్చు.

# ఈ సమయంలో గోళ్లు కత్తిరిస్తున్నారా..? అయితే ఇది మీకోసమే..!



మన ఇంట్లో పెద్దవాళ్లు తరచూ చెప్పే మాట.. రాత్రిపూట గోళ్లు కత్తిరించవద్దని.. ఇది ఒక సాధారణ సూచనలా అనిపించినా.. దీని వెనుక ఉన్న కారణాలు శాస్త్రం, ఆరోగ్యం, సంప్రదాయ విశ్వాసాలతో చాలా అనుబంధం కలిగి ఉంటాయి. ఈ అలవాటు ఎందుకు వచ్చిందో అర్థం చేసుకోవాలి. పురాతన నమ్మకాల ప్రకారం రాత్రిపూట కొన్ని చెడు శక్తులు ఎక్కువగా తిరుగుతాయట. ఆ సమయంలో గోళ్లు కత్తిరిస్తే ఆ శక్తులు మనకు కష్టాలు కలిగిస్తాయని అనుకునేవారు. కొందరు రాత్రిపూట చంద్రుడి శక్తి చాలా ఎక్కువగా ఉంటుందని నమ్ముతారు. గోళ్లు తీసేస్తే ఆ శక్తి తగ్గిపోతుందని కూడా భావించేవారు. శాస్త్రంలో కూడా రాత్రిపూట గోళ్లు కత్తిరించడం వల్ల శరీరం సమతుల్యత దెబ్బతింటుందని చెబుతారు. విద్యుత్ అందుబాటులో లేని రోజులలో రాత్రిపూట వెలుతురు చాలా తక్కువగా ఉండేది. అప్పుడు దీపాల వెలుతురులో గోళ్లు కత్తిరించడం ప్రమాదకరం. ఒక్కసారి తప్పుగా కత్తిరిస్తే వేళ్లకు గాయం అయ్యే అవకాశం ఉండేది. అందుకే రాత్రిపూట గోళ్లు కత్తిరించకూడదని చెప్పారు. ఇది పూర్తిగా భద్రతతో సంబంధం ఉన్న విషయం. సాయంత్రం అయ్యాక మన శరీరం నిద్రపోవడానికి తయారవుతుంది. రోజంతా పని చేసి అలిసిపోయిన శరీరం అప్పుడు రెస్ట్ తీసుకోవాలనుకుంటుంది. అలాంటి టైమ్‌లో పదునైన వస్తువులు పట్టుకోవడం, జాగ్రత్తగా చేయాల్సిన పనులు చేయడం మంచిది కాదు. గోళ్లు కత్తిరించడం అంటే చాలా శ్రద్ధగా చేయాల్సిన పని. అలసటగా ఉన్నప్పుడు సరిగ్గా చేయకపోతే ప్రమాదం జరిగే ఛాన్స్ ఉంది. గోళ్లు కత్తిరించినప్పుడు చిన్న చిన్న ముక్కలు కింద పడతాయి. వాటికి బ్యాక్టీరియా లేదా దుమ్ము అంటుకుని ఉండొచ్చు. పగటిపూట లైట్ లో అవి బాగా కనిపిస్తాయి కాబట్టి వాటిని తీసి పారేయొచ్చు. కానీ రాత్రిపూట మంచం మీద కూర్చొని గోళ్లు కత్తిరిస్తే అవి అక్కడే పడిపోతాయి. పొరపాటున అవి మనం తినే ఆహారంలో కలిసిపోయే ఛాన్స్ ఉంది. అలా జరిగితే ఆరోగ్యం పాడవుతుంది. అంతేకాదు ఆ గోళ్ల ముక్కలకు చీమలు, చిన్న పురుగులు కూడా వస్తాయి. రాత్రిపూట గోళ్లు కత్తిరించకూడదనే సలహా కేవలం మూఢనమ్మకం కాదు. దీనివెనుక భద్రత, పరిశుభ్రత, ఆరోగ్యం, శారీరక స్థితి అన్నీ మిళితమై ఉన్నాయి. పగటిపూట వెలుతురులో గోళ్లు కత్తిరించడం వల్ల గాయాల ప్రమాదం తగ్గుతుంది. అదనంగా పరిశుభ్రంగా ఉండే అవకాశం కూడా ఎక్కువ. నేలపై కాగితం లేదా బట్టను పరచి ఆపై కత్తిరిస్తే గోళ్లు ఒక్కచోటే చేరుతాయి. మన పెద్దల సూచనను నిర్లక్ష్యం చేయకుండా వెలుతురు ఉన్న సమయంలో గోళ్లు కత్తిరించటం మంచి అలవాటు.

# జుట్టు రాలడం ఆగాలంటే ఈ నీళ్లు తాగాల్సిందే..! ఇది మంచి టానిక్ లా పని చేస్తుంది..!



ప్రతి ఒక్కరికి ఆరోగ్యంగా మెరిసే జుట్టు కావాలని ఉంటుంది. ఈ రోజుల్లో జుట్టు రాలడం, పెరగకపోవడం, బలహీనత వంటి సమస్యలు చాలా మందిలో కనిపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో సహజమైన మునగ ఆకుల నీరు బాగా ఉపయోగపడుతుంది. దీన్ని తాగడం వల్ల జుట్టు బలంగా మారుతుంది. మునగ ఆకులు విటమిన్ %ూ, జ, జు, దీ% లను అందిస్తాయి. ఇందులో ఐరన్, జింక్, అమైనో ఆమ్లాలు కూడా ఉంటాయి. ఇవి అన్ని కలిసి జుట్టు మూలాలను బలంగా మార్చడంలో సహాయపడతాయి. ఆకులలో ఉండే పోషకాలు జుట్టు ఎదుగుదలకు అవసరమైన సహజ మార్గం అందిస్తాయి. మునగ గింజలు కూడా శక్తివంతంగా పనిచేస్తాయి. మునగ ఆకుల నీటిని తాగడం వల్ల శరీరానికి శక్తి వస్తుంది. జీర్ణక్రియ మెరుగవుతుంది. తల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. జుట్టు బలంగా, మెత్తగా, ప్రకాశవంతంగా మారుతుంది. తలలో కొత్త జుట్టు మొదలవుతుంది. ఇది సాధారణంగా రసాయనాలు వాడకుండా చక్కగా పెరిగే సహజ మార్గం. గుప్పెడు తాజా మునగ ఆకులను తీసుకొని శుభ్రంగా కడగాలి. వీటిలో ఉండే మురికి తొలగించాలి. తరువాత రెండు కప్పుల నీటిని మరిగించాలి. నీరు మరిగిన తర్వాత అందులో ఆకులను వేసి 10 నిమిషాలు ఇంకా మరిగించాలి. తరువాత వడకట్టి నీరు చల్లార్చి తాగాలి. దీనిని ఖాళీ కడుపుతో తీసుకుంటే బాగా పని చేస్తుంది. మునగకాయలను చిన్న ముక్కలుగా రెండు కట్ చేసుకోవాలి. ఇప్పుడు రెండు కప్పుల నీటిని మరిగించి అందులో ఈ ముక్కలు వేసి 10 నిమిషాలు మరిగించాలి. తరువాత వడకట్టి చల్లబర్చాలి తాగాలి. ఉదయం ఖాళీ కడుపుతో తాగాలి. ఒక కప్పుతో మొదలుపెట్టి, క్రమంగా రెండు కప్పుల వరకు తీసుకోవచ్చు. రుచి సరిగా అనిపించకపోతే తేనె లేదా నిమ్మరసం కొద్దిగా వేసుకోవచ్చు. దీన్ని వారంలో మూడుసార్లు తాగినా సరిపోతుంది. క్రమంగా రెండు నెలలు తాగితే మంచి ఫలితాలు కనిపిస్తాయి. మునగ నీటిని తాగడమే కాకుండా.. తల కడుక్కోవడానికి కూడా వాడొచ్చు. తలపై ఈ నీటిని పోస్తే తల చర్మం చల్లగా ఉంటుంది. దీంతో తలలో రక్త ప్రసరణ మెరుగవుతుంది. జుట్టు బలంగా మారుతుంది. మునగ నీటిలో విటమిన్  ఎక్కువగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరంలో ఉన్న విషాలను బయటకు పంపుతుంది. చర్మానికి మెరుపు తీసుకువస్తుంది. జుట్టు ఎదుగుదల క్రమంగా మెరుగవుతుంది.

# ఇంట్లోనే తక్కువ ఖర్చుతో జుట్టు సమస్యలకు చెక్ పెట్టొచ్చు..!



అరటి పండు తిన్నాక మిగిలే తొక్కను చాలా మంది వ్యర్థంగా వదిలేస్తారు. కానీ అది జుట్టు సంరక్షణలో అద్భుత ఫలితాలు ఇస్తుంది. సహజంగా దొరికే ఈ తొక్కను సరైన రీతిలో వాడితే జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. తల చర్మానికి పోషణ ఇస్తూ కొత్త జుట్టు పెరగడంలో సహాయపడుతుంది. అరటి పండు తిన్నాక మిగిలిపోయే తొక్కను చాలా మంది విసిరేస్తారు. కానీ అదే తొక్క జుట్టుకు అద్భుతంగా పనిచేస్తుంది. సరైన రీతిలో వాడితే ఇది జుట్టు రాలడాన్ని తగ్గించటమే కాకుండా కొత్త జుట్టు పెరగడంలో సహాయపడుతుంది. ఆరోగ్యంగా జుట్టు పెరగాలంటే దీన్ని ఉపయోగించడం మంచిది.

**అరటి తొక్కలో చాలా పోషకాలు**

పొటాషియం.. ఇది తలపై తేమను నిలుపుతుంది. తల చర్మం పొడి కాకుండా ఉండేలా చూస్తుంది.

**మెగ్నీషియం.. ఇది తల చర్మంలో రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది.**

విటమిన్  ఇవి జుట్టు ఫోలికల్స్ కు బలం ఇస్తాయి.

ఇవి జుట్టు రాలే సమస్య తగ్గించడంలో సహాయపడతాయి.

**హెయిర్ మాస్క్**

పండిన అరటి తొక్క 1, కొబ్బరి నూనె 1 టీస్పూన్, తేనె 1 టీస్పూన్. ఈ మూడు పదార్థాలను బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని తలకు పట్టించి 30 నిమిషాలు ఉంచాలి. తర్వాత తల శుభ్రంగా కడగాలి. ఇది తలకు పోషణ అందించి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.

**అరటి తొక్క వాటర్ వాష్**

అరటి తొక్క 1, నీరు 2 కప్పులు. అరటి తొక్కను నీటిలో 10 నిమిషాలు మరిగించాలి. చల్లారిన తర్వాత ద్రవాన్ని వడకట్టాలి. ఈ నీటిని చల్లార్చి తల కడిగిన తర్వాత చివరిగా తలపై పోయాలి. ఇది తల చర్మాన్ని తేమగా ఉంచుతుంది. జుట్టు మెత్తగా మారుతుంది.

**అరటి తొక్కతో ఆయిల్**

అరటి తొక్క 1, కొబ్బరి లేదా ఆలివ్ నూనె అర కప్పు. ఒక చిన్న పాత్రలో నూనె వేడి చేయాలి. అందులో తొక్క వేసి 10 నిమిషాలు మరిగించాలి. మరిగిన తరువాత వడకట్టి ఒక సీసాలో నిల్వ చేయాలి. ఈ నూనెను తలకు అప్లై చేసి అరగంట తర్వాత తల కడిగితే జుట్టు కాంతివంతంగా మారుతుంది. మీ తల చర్మం సున్నితంగా ఉంటే.. ఈ నూనెను మొదట కొద్దిగా పరీక్షించి చూడటం మంచిది. ఈ నూనెను ఉపయోగించే ముందు చల్లబరచాలి. సాధారణంగా వారానికి ఒక్కసారి ఈ నూనెను వాడితే సరిపోతుంది. అంతకంటే ఎక్కువగా ఉపయోగించాల్సిన అవసరం లేదు. కేవలం అరటి తొక్కతో ఇంట్లోనే తక్కువ ఖర్చుతో జుట్టు సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. దీనిలో రసాయనాలు లేవు, సైడ్ ఎఫెక్టు కూడా ఉండవు. కొద్దికాలం పాటు క్రమంగా వాడితే జుట్టులో మంచి మార్పు కనిపిస్తుంది. ఈ పదార్థాలు సహజమైనవే అయినా..

### తినే ఆహారమే కాదు ఈ అలవాట్లు కూడా పురుషుల్లో స్పెర్మ్ కౌంట్ తగ్గించేస్తాయట.. తస్మాత్ జాగ్రత్త సుమా..



తినే ఆహారానికి, స్పెర్మ్ కౌంట్ కి మధ్య సంబంధం ఉందా? అంటే అవును అని చెప్పాలి. ఈ రెండిటికి మధ్య సంబంధం తప్పకుండా ఉంది. సరైన ఆహారం తినకపోయినా, తప్పుడు ఆహారాలు తినడం వల్ల స్పెర్మ్ కౌంట్ తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. కనుక పురుషులు లైంగిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరైన సమయంలో సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన స్పెర్మ్ కౌంట్‌ను నిర్వహించడానికి ఏమి తినాలో? ఏమి తినకూడదో డాక్టర్ సుదీప్ సమంత్ చెప్పిన విషయాలను గురించి ఈ రోజు తెలుసుకుందాం.. స్పెర్మ్ కౌంట్‌ను నిర్వహించడానికి లేదా పెంచడానికి మొదటి నియమం సరైన జీవనశైలి. అంటే ఏడు నుంచి ఎనిమిది గంటలు గాఢంగా నిద్రపోవడం, ఒత్తిడి లేకుండా ఉండటం. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం. పురుషుడు ఎంత చురుగ్గా ఉంటే.. అతని స్పెర్మ్ కౌంట్ అంత ఎక్కువగా ఉంటుంది. వైద్యుల అభిప్రాయం ప్రకారం మద్యం స్పెర్మ్ కౌంట్ కి అతి పెద్ద విలన్. అధికంగా మద్యం సేవించడం వల్ల స్పెర్మ్ కౌంట్ ఎక్కువగా దెబ్బతింటుంది. అయితే మద్యం తాగడం మాత్రమే కాదు అతిగా ధూమపానం చేయడం వల్ల కూడా స్పెర్మ్ కౌంట్ తగ్గుతుంది. చిప్స్ వంటి ఫాస్ట్ ఫుడ్ ను క్రమం తప్పకుండా తినేవారిలో వీర్యకణాల సంఖ్య వేగంగా తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు.

**లక్ష్మీదేవి అనుగ్రహం కావాలంటే వెంటనే ఈ అలవాట్లకు స్వస్తి చెప్పండి**

స్పెర్మ్ కౌంట్‌ను ఎలా నిర్వహించాలంటేజ ఏ

ఉదయాన్నే నిద్ర లేచి తేలికపాటి వ్యాయామం చేయండి. రోజూ జిమ్‌కి వెళ్తే చాలా మంచిది. రోజంతా చురుకుగా, ప్రశాంతంగా గడపండి.

తినే ఆహారంలో పుష్కలంగా కూరగాయలు చేర్చుకోండి. రోజుకు కనీసం ఒక పండు తినండి. మీరు పుచ్చకాయ, ఆపిల్, జామ తినవచ్చు.

ఒత్తిడిని తగ్గించుకోండి. మొబైల్ వాడకాన్ని తగ్గించండి.

మానసికంగా ప్రశాంతంగా ఉండేలా పుస్తకాలు చదవండి . సినిమాలు చూడండి.

మరిన్ని లైఫ్ స్టైల్ న్యూస్ కోసం క్లిక్ చేయండి..

## రాగిజావ రోజూ తాగుతున్నారా లాభాలు సరే నష్టాలు తెలిస్తే..



ప్రతిరోజూ రాగిజావను తీసుకోవచ్చు. అయితే దీనికంటూ ఓ టైమ్ ఫిక్స్ చేసుకోవాలి. ఎప్పుడుపడితే అప్పుడు తాగటం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. రాగి జావను ఉదయం తీసుకుంటే చాలా మంచిది. కానీ రాత్రిపూట తీసుకోవడం మంచిది కాదని సూచిస్తున్నారు. అలాగే, మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు కూడా దీనికి దూరంగా ఉంటే మంచిదని అంటున్నారు. రోజూ రాగిజావ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. మంచి పోషకాలను కలిగి ఉంటుంది. విటమిన్లు, మినరల్స్, కార్బోహైడ్రేట్‌లు, ఫైబర్‌లు, కొవ్వులు, ప్రొటీన్‌ల వంటి అన్ని అవసరమైన స్థూలపోషకాలను కలిగి ఉంటుంది. ప్రతిరోజూ రాగిజావను తీసుకోవచ్చు. అయితే దీనికంటూ ఓ టైమ్ ఫిక్స్ చేసుకోవాలి. ఎప్పుడుపడితే అప్పుడు తాగటం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. రాగి జావను ఉదయం తీసుకుంటే చాలా మంచిది. కానీ రాత్రిపూట తీసుకోవడం మంచిది కాదని సూచిస్తున్నారు. ఇక మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు రాగిజావకు దూరంగా ఉంటేనే మంచిది. బరువు పెరగాలనుకునేవారు రాగి జావను ఎక్కువగా తీసుకోవద్దు. కొంచెంగా తీసుకోవచ్చు. ఎందుకంటే రాగజావ వినియోగంతో బరువు తగ్గే అవకాశం ఉంటుంది. రాగి జావ అధిక వినియోగం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, డయేరియా వచ్చే అవకాశముంది. కొందరికి దీని వల్ల కొందరిలో అలర్జీ వంటివి కూడా రావొచ్చు. థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు రాగులు తినకపోవటం మంచిది. రాగిలో థైరాయిడ్ గ్రంథి సాధారణ పనితీరుకు ఆటంకం కలిగించే గోయిట్రోజెన్‌లతో నిండి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, రాగి జావ ఎక్కువగా తీసుకోవటం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, డయేరియా వంటి సమస్యలు వచ్చే అవకాశముందని చెబుతున్నారు. అలాగే, మూత్రపిండాల్లో రాళ్లు లేదా మూత్ర విసర్జన సమస్యలు ఉన్నవారు కూడా దీనికి దూరంగా ఉంటే మంచిదని అంటున్నారు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## సమ్మర్ స్పెషల్.. మామిడి పళ్లతో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..



మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ప్రభావాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. చర్మ కణాలు దెబ్బతినకుండా నివారిస్తుంది. మామిడి పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్ మిమ్మల్ని ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయ పడుతుంది. అయితే, మామిడి పండ్లను ఎల్లప్పుడూ మితంగా తినాలి. పండ్లలో రారాజు మామిడి.. వేసవి కోసం అందరూ ఎదురు చూసేది మామిడి పండ్ల కోసమే అంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. సమ్మర్ స్పెషల్ మామిడి పండ్లు కేవలం రుచికరంగా ఉండటమే కాకుండా శరీరానికి కూడా అనేక ముఖ్యమైన పోషకాలను అందిస్తాయి. మామిడి పండ్ల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు. మామిడి పండ్లతో జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. మామిడి పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది ఉబ్బరం, మలబద్ధకం, అజీర్ణం వంటి జీర్ణ రుగ్మతల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మామిడి పండ్లు తినటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సీజన్ వ్యాధులు దరిచేరకుండా శరీరానికి మంచి ఇమ్యూనిటి పవర్‌లా పనిచేస్తుంది. మామిడి పండ్లలో ఉండే విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచి ఇన్ఫెక్షన్లను నివారిస్తాయి. గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. మామిడి పండ్లలో ఉండే పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రించడానికి మరియు ఆరోగ్యకరమైన హృదయనాళ వ్యవస్థకు తోడ్పడతాయి. అంతేకాదు.. మామిడి పండ్లలో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కంటి చూపుకు మేలు చేస్తుంది. మంచి దృష్టికి విటమిన్ ఎ అవసరం. వయస్సు సంబంధిత కంటి వ్యాధులను నివారించడంలో ఇది ఎంతగానో సహాయపడుతుంది. మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ప్రభావాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. చర్మ కణాలు దెబ్బతినకుండా నివారిస్తుంది. మామిడి పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్ మిమ్మల్ని ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయ పడుతుంది. అయితే, మామిడి పండ్లను ఎల్లప్పుడూ మితంగా తినాలి. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## దీనిని ఎడారి రాజు అని అంటారు.. ఎక్కడ దొరికినా వదిలిపెట్టకండి.. ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో తెలుసా..







వేసవి కాలం వచ్చిందంటే చాలు దాహార్తిని తీర్చుకోవడానికి ఎక్కువగా పుచ్చకాయని తినడానికి ఇష్టపడతారు. ఈ పండు శరీరాన్ని చల్లబరుస్తుంది. శరీరంలోని నీటి లోపాన్ని నివారిస్తుంది. అయితే ఇప్పుడు పసుపు పుచ్చకాయ కూడా మార్కెట్లోకి వచ్చింది. దీనిని ప్రజలు చాలా ఇష్టపడుతున్నారు. ఈ పసుపు పుచ్చకాయ భారతదేశంలో ఎక్కడి నుంచి వచ్చింది? ఇది శరీరానికి ఎలాంటి ప్రయోజనాలను అందిస్తుందో తెలుసుకుందాం. వేసవి కాలం రాగానే మార్కెట్లో వివిధ రకాల జ్యుసి పండ్లు సందడి చేస్తాయి. అటువంటి పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఇది అద్భుతమైనది రుచిని కలిగి ఉండడమే కాదు శరీరాన్ని చల్లబరచడానికి కూడా చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. 'పుచ్చకాయ' అనే పదం వినగానే మనకు ఎరుపు రంగు పండు గుర్తుకు వస్తుంది. అయితే అతి తక్కువ మందికి మాత్రమే ఎరుపు రంగు పుచ్చకాయ మాత్రమే కాదు పుచ్చకాయకు మరో రూపం కూడా ఉందని తెలుసు. అదే పసుపు పుచ్చకాయ.. ఇప్పుడిప్పుడే భారతదేశంలో క్రమంగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ పుచ్చకాయ బయట నుంచి చూస్తే ఎర్రటి పుచ్చకాయలా కనిపిస్తుంది, కానీ లోపల దీని గుజ్జు పసుపు రంగులో ఉంటుంది. ఇది రుచిలో కూడా చాలా బాగుంటుంది.ట వేసవి కాలం రాగానే మార్కెట్లో వివిధ రకాల జ్యుసి పండ్లు సందడి చేస్తాయి. అటువంటి పండ్లలో పుచ్చకాయ ఒకటి. ఇది అద్భుతమైనది రుచిని కలిగి ఉండడమే కాదు శరీరాన్ని చల్లబరచడానికి కూడా చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. 'పుచ్చకాయ' అనే పదం వినగానే మనకు ఎరుపు రంగు పండు గుర్తుకు వస్తుంది. అయితే అతి తక్కువ మందికి మాత్రమే ఎరుపు రంగు పుచ్చకాయ మాత్రమే కాదు పుచ్చకాయకు మరో రూపం కూడా ఉందని తెలుసు. అదే పసుపు పుచ్చకాయ.. ఇప్పుడిప్పుడే భారతదేశంలో క్రమంగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ పుచ్చకాయ బయట నుంచి చూస్తే ఎర్రటి పుచ్చకాయలా కనిపిస్తుంది, కానీ లోపల దీని గుజ్జు పసుపు రంగులో ఉంటుంది. ఇది రుచిలో కూడా చాలా బాగుంటుంది.గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలోని చాలా మంది రైతులు పసుపు పుచ్చకాయ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు, ఎందుకంటే భారతీయులు దీనిని చాలా ఇష్టపడుతున్నారు. దీనితో పాటు, దీని ఆరోగ్య ప్రయోజనాలు కూడా అద్భుతమైనవి. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాదు అనేక పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. పసుపు పుచ్చకాయ భారతదేశానికి ఎక్కడి నుంచి వచ్చింది, దానిని ఎలా పండిస్తారు. దీనిని తినడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.. గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలోని చాలా మంది రైతులు పసుపు పుచ్చకాయ సాగు వైపు మొగ్గు చూపుతున్నారు, ఎందుకంటే భారతీయులు దీనిని చాలా ఇష్టపడుతున్నారు. దీనితో పాటు, దీని ఆరోగ్య ప్రయోజనాలు కూడా అద్భుతమైనవి. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాదు అనేక పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. పసుపు పుచ్చకాయ భారతదేశానికి ఎక్కడి నుంచి వచ్చింది, దానిని ఎలా పండిస్తారు. దీనిని తినడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం..భారతదేశంలో పసుపు పుచ్చకాయ ఎక్కడి నుంచి వచ్చిందంటే.. పసుపు పుచ్చకాయ జన్మ స్థలం ఆఫ్రికా. అక్కడ ఎరుపు రంగు పుచ్చకాయ ఎంత సహజంగా ఉంటుందో.. పసుపు రంగు పుచ్చకాయ కూడా అంతే సహజంగా ఉంటుంది. ఈ పుచ్చకాయను కొన్ని సంవత్సరాల క్రితం భారతదేశానికి దిగుమతి చేసుకుంది. ఇప్పుడు దేశంలోని కొన్ని ప్రాంతాలలో పండిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కొంతమంది రైతులు దీనిని పండించి మార్కెట్‌కు తీసుకువస్తున్నారు. ఇది ఎక్కువగా ఎడారి ప్రాంతాలలో సాగు చేయబడుతుంది. అందుకే దీనిని ఎడారి రాజు అని కూడా పిలుస్తారు. భారతదేశంలో పసుపు పుచ్చకాయ ఎక్కడి నుంచి వచ్చిందంటే.. పసుపు పుచ్చకాయ జన్మ స్థలం ఆఫ్రికా. అక్కడ ఎరుపు రంగు పుచ్చకాయ ఎంత సహజంగా ఉంటుందో.. పసుపు రంగు పుచ్చకాయ కూడా అంతే సహజంగా ఉంటుంది. ఈ పుచ్చకాయను కొన్ని సంవత్సరాల క్రితం భారతదేశానికి దిగుమతి చేసుకుంది. ఇప్పుడు దేశంలోని కొన్ని ప్రాంతాలలో పండిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కొంతమంది రైతులు దీనిని పండించి మార్కెట్‌కు తీసుకువస్తున్నారు. ఇది ఎక్కువగా ఎడారి ప్రాంతాలలో సాగు చేయబడుతుంది. అందుకే దీనిని ఎడారి రాజు అని కూడా పిలుస్తారు.సమృద్ధిగా యాంటీఆక్సిడెంట్లు: పసుపు పుచ్చకాయలో బీటా-కెరోటిన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. ఈ మూలకం కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వయస్సు పెరిగే కొద్దీ కళ్ళు బలహీనపడకుండా నిరోధిస్తుంది. ఇది చర్మ కణాలను మరమ్మతు చేయడం, ముడతలను తగ్గించడం ద్వారా చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది. సమృద్ధిగా యాంటీఆక్సిడెంట్లు: పసుపు పుచ్చకాయలో బీటా-కెరోటిన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. ఈ మూలకం కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వయస్సు పెరిగే కొద్దీ కళ్ళు బలహీనపడకుండా నిరోధిస్తుంది. ఇది చర్మ కణాలను మరమ్మతు చేయడం, ముడతలను తగ్గించడం ద్వారా చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది.శరీరానికి చల్లదనం, హైడ్రేషన్ అందిస్తుంది: వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగడం ప్రారంభమవుతుంది. చెమట రూపంలో శరీరం నీరు కోల్పోతుంది. పసుపు పుచ్చకాయలో 90-92% నీరు ఉంటుంది. దీని కారణంగా ఇది శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. నిర్జలీకరణాన్ని నివారిస్తుంది. ఎండలో బయట పనిచేసే వారికి లేదా విపరీతమైన వేడితో ఇబ్బంది పడే వారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. శరీరానికి చల్లదనం, హైడ్రేషన్ అందిస్తుంది: వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగడం ప్రారంభమవుతుంది. చెమట రూపంలో శరీరం నీరు కోల్పోతుంది. పసుపు పుచ్చకాయలో 90-92% నీరు ఉంటుంది. దీని కారణంగా ఇది శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. నిర్జలీకరణాన్ని నివారిస్తుంది. ఎండలో బయట పనిచేసే వారికి లేదా విపరీతమైన వేడితో ఇబ్బంది పడే వారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది: పసుపు పుచ్చకాయలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. కడుపును శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. అదనంగా ఇది తేలికగా, సులభంగా జీర్ణమవుతుంది. ఇది కడుపు నిండుగా ఉంచుతుంది. గ్యాస్ లేదా అజీర్ణం సమస్య ఉండదు. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది: పసుపు పుచ్చకాయలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. కడుపును శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. అదనంగా ఇది తేలికగా, సులభంగా జీర్ణమవుతుంది. ఇది కడుపు నిండుగా ఉంచుతుంది. గ్యాస్ లేదా అజీర్ణం సమస్య ఉండదు.బరువు తగ్గడంలో సహాయం: బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి పసుపు పుచ్చకాయ మంచి ఎంపిక. ఇందులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే కడుపు త్వరగా నిండిపోతుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. తద్వారా తరచుగా తినే కోరికను నియంత్రించుకోవచ్చు. అంతే కాదు ఇది శరీరానికి అవసరమైన పోషణను కూడా అందిస్తుంది. బరువు తగ్గడంలో సహాయం: బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి పసుపు పుచ్చకాయ మంచి ఎంపిక. ఇందులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందుకే కడుపు త్వరగా నిండిపోతుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. తద్వారా తరచుగా తినే కోరికను నియంత్రించుకోవచ్చు. అంతే కాదు ఇది శరీరానికి అవసరమైన పోషణను కూడా అందిస్తుంది.రోగనిరోధక శక్తిని ఇస్తుంది: పసుపు పుచ్చకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ మంచి మొత్తంలో ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది జలుబు, దగ్గు వంటి సాధారణ వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. రోగనిరోధక శక్తిని ఇస్తుంది: పసుపు పుచ్చకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ మంచి మొత్తంలో ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది జలుబు, దగ్గు వంటి సాధారణ వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది.గుండెకు ప్రయోజనం, రక్తపోటు నియంత్రణ: ఈ పసుపు రంగు పుచ్చకాయలో సిట్రుల్లైన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది రక్త నాళాల పని తీరుని మెరుగు పరిచి రక్తపోటును నియంత్రిస్తుంది. అలాగే ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుండెకు ప్రయోజనం, రక్తపోటు నియంత్రణ: ఈ పసుపు రంగు పుచ్చకాయలో సిట్రుల్లైన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది రక్త నాళాల పని తీరుని మెరుగు పరిచి రక్తపోటును నియంత్రిస్తుంది. అలాగే ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.



## ముఖానికి బాదం నూనె రాసుకుంటున్నారా..? అయితే, ఈ విషయాలు తెలుసుకోండి



బాదం నూనె స్నానం చేయడానికి ముందు శరీరానికి రాసుకొని బాగా మర్దన చేసుకోవటం వల్ల చర్మానికి మంచి నిగారింపు వస్తుందని చెబుతున్నారు. అయితే, ఇన్ని లాభాలున్న బాదం ఆయిల్ ముఖానికి అప్లై చేయటం వల్ల కొందరిలో కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం... బాదం పప్పు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో అందరికి తెలుసు. అలాగే, బాదం నూనెలో కూడా అందం, ఆరోగ్యానికి మేలు చేసే గుణాలెన్నో ఉన్నాయంటున్నారు నిపుణులు. బాదంలో విటమిన్లు, పోషకాలు చర్మ సమస్యల్ని దూరం చేయడంలో సమర్థంగా పనిచేస్తాయని చెబుతున్నారు. బాదం నూనెతో జుట్టు చివర్లు చిట్లడం, పొడిబారడం వంటి సమస్యలు దరి చేరకుండా ఉంటాయి. బాదం నూనె స్నానం చేయడానికి ముందు శరీరానికి రాసుకొని బాగా మర్దన చేసుకోవటం వల్ల చర్మానికి మంచి నిగారింపు వస్తుందని చెబుతున్నారు. అయితే, ఇన్ని లాభాలున్న బాదం ఆయిల్ ముఖానికి అప్లై చేయటం వల్ల కొందరిలో కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం బాదం నూనె ముఖానికి రాస్తే స్కిన్ డ్యామేజ్ అయ్యే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బాదం నూనెలోని కొన్ని అంశాలు చర్మంలో దురద, మంటను కలిగిస్తాయని చెబుతున్నారు. ఆయిలీ స్కిన్ ఉన్నవారు బాదం నూనె ముఖానికి రాస్తే మొటిమలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. కొంతమందికి బాదం అలెర్జీని కలిగిస్తుంది. నూనె రాస్తే చర్మం ఎర్రబడుతుంది, దురద, వాపు వస్తుంది. బాదం నూనె ముఖానికి రాయటం వల్ల ముఖం జిడ్డుగా అనిపిస్తుంది. దీనివల్ల ముఖం అందంగా కనిపించదు. ఆయిలీగా ఉంటుంది. అలాగే బాదం నూనె ముఖానికి రాసి ఎండలోకి వెళితే చర్మం రంగు మారుతుంది. చర్మం రంగు సరిగ్గా ఉండదు. అలోవెరా ఇలా రాస్తే, ముఖం మెరుస్తూ కనపడుతుంది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## పరగడుపున మునగాకు నీటిని తాగితే ఊహించని ప్రయోజనాలు మీ సొంతం



మునగాకు లో విటమిన్లు ఎ, సి, ఇ, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. మునగాకు నీళ్ళు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. విటమిన్ సి సమృద్ధిగా ఉండే మునగాకు నీళ్ళు జలుబు, దగ్గు, జ్వరం నుండి ఉపశమనం కలిగిస్తుంది. మునగాకు నీళ్ళు తాగడం వల్ల జీవక్రియ పెరిగి, ఆకలి తగ్గి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మునగ చెట్టులో ఎవరూ ఊహించని ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందుకే ఆయుర్వేదంలో మునగాను అనేక చికిత్సలకు ఔషధంగా ఉపయోగిస్తుంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే.. మునగను పోషకాహార శక్తి కేంద్రంగా చెబుతారు.మునగాకు, కాయల వాడకంతో రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బరువును నియంత్రిస్తుంది. పోషకాలతో నిండిన మునగాకు నీళ్ళు రోజు తాగడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం.. మునగాకు లో విటమిన్లు ఎ, సి, ఇ, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. మునగాకు నీళ్ళు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. విటమిన్ సి సమృద్ధిగా ఉండే మునగాకు నీళ్ళు జలుబు, దగ్గు, జ్వరం నుండి ఉపశమనం కలిగిస్తుంది. మునగాకు నీళ్ళు తాగడం వల్ల జీవక్రియ పెరిగి, ఆకలి తగ్గి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మలబద్ధకం, విరేచనాలు, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో మునగాకు నీళ్ళు సహాయపడుతాయి. మునగాకు నీళ్ళలో ఐసోథియోసైనేట్లు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. పాలీఫెనాల్, టానిన్లు, సాపోనిన్లు వంటివి మునగాకులో ఉంటాయి. రక్తపోటును తగ్గించడంలో సహాయపడే సమ్మేళనాలు మునగాకులో ఉంటాయి.

## ఎప్పుడు పడితే అప్పుడు పెరుగు తింటే ఏం జరుగుతుంది ఈ విషయం తెలియకపోతే ప్రమాదమే



వ్యాయామం వల్ల అధికంగా చెమట పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వెంటనే పెరుగు తింటే జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తాయి. ఉదయాన్నే ఓ కప్పు పెరుగు తింటే మెటబాలిజం పెరుగుతుంది. ఎనర్జీగా ఉంటారు. పెరుగులోని ప్రోబయోటిక్స్ జీర్ణశక్తిని పెంచి గట్ హెల్త్‌ని కాపాడుతుంది. ఇందుకోసం హోల్ గ్రెయిన్స్, సెరల్స్‌తో కలిపి తీసుకోవచ్చు. అయితే, పెరుగును ఎప్పుడు పడితే అప్పుడు తింటే జలుబు, ఇతర అనారోగ్య సమస్యలు వస్తాయి. పెరుగు చల్లని గుణం కలిగి ఉండటం వల్ల, దానిని ఉదయం లేదా మధ్యాహ్నం భోజనంలో తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఉదయం భోజనంలో పెరుగు తీసుకుంటే జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుది. ముఖ్యంగా శరీరంలో వేడి ప్రభావం తగ్గుతుంది. మధ్యాహ్నం పెరుగు తీసుకుంటే శరీరం చల్లగా ఉంటుంది. ముఖ్యంగా వేసవి వేడి నుండి శరీరాన్ని రక్షిస్తుంది. ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. రాత్రి పెరుగు తింటే దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తాయి. జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. దీనివల్ల పెరుగు జీర్ణం కావడం కష్టం అవుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో పెరుగు తింటే జీర్ణ సమస్యలు వస్తాయి. దీనివల్ల గ్యాస్, ఆమ్లత వంటి సమస్యలు వస్తాయి. వ్యాయామం వల్ల అధికంగా చెమట పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వెంటనే పెరుగు తింటే జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తాయి. ఉదయాన్నే ఓ కప్పు పెరుగు తింటే మెటబాలిజం పెరుగుతుంది. ఎనర్జీగా ఉంటారు. పెరుగులోని ప్రోబయోటిక్స్ జీర్ణశక్తిని పెంచి గట్ హెల్త్‌ని కాపాడుతుంది. ఇందుకోసం హోల్ గ్రెయిన్స్, సెరల్స్‌తో కలిపి తీసుకోవచ్చు. అయితే, లాక్టోస్ అసహనం ఉన్న వారు నైట్ టైం పెరుగును అస్సలు తినకపోవడమే మంచిది. ఒక వేల ఇలాంటి వారు రాత్రిపూట పెరుగును తింటే కడుపు ఉబ్బరం, గ్యాస్, విరేచనాలు వంటి జీర్ణ సమస్యలను ఎదుర్కొవాల్సి వస్తుంది. లాక్టోస్ అసహనం ఉన్నవారు రాత్రిపూట పెరుగు తినకపోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# "సెక్యూర్డ్ క్రెడిట్ కార్డ్‌లు"

**వీటి గురించి తెలుసా**

**ఎన్నో బెనిఫిట్స్ పొందొచ్చు!**

**రెగ్యులర్ క్రెడిట్ కార్డులు పొందలేనివారికి**

**ఉపయోగకరంగా సెక్యూర్డ్ క్రెడిట్ కార్డ్‌లు**




ఎఫ్‌డీ హామీతో ఈ కార్డులు మంజూరు చేస్తోన్న బ్యాంకులు!

నేటి డిజిటల్ యుగంలో క్రెడిట్ కార్డులు ఉపయోగించేవారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతూనే ఉంది. అయితే క్రెడిట్ స్కోరు లేకపోవడం, ఆదాయం పరిమితంగా ఉండటం, ఉద్యోగ ప్రొఫైల్ వంటి కారణాల వల్ల చాలా బ్యాంకులు అందరికీ ఈ కార్డులు ఇవ్వడానికి ఒప్పుకోవు. కాగా, ఈ కారణాల వల్ల సాధారణ క్రెడిట్ కార్డును పొందడంలో ఇబ్బందిపడుతున్నవారికి సెక్యూర్డ్ క్రెడిట్ కార్డులు మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. ఫిక్స్‌డ్ డిపాజిట్ విలువకు బదులుగా అంతే పరిమితితో ఈ కార్డులను బ్యాంకులు అందిస్తాయని వివరిస్తున్నారు. అసలు సెక్యూర్డ్ కార్డ్‌లు ఎలా పని చేస్తాయి వాటి ప్రయోజనాలు సహా మరిన్ని వివరాలు ఈ స్టోరీలో చూద్దాం.అత్యవసర పరిస్థితుల్లో, ముఖ్యంగా ఆర్థిక నిర్వహణలో తక్షణ క్రెడిట్‌ను అందించడంలో క్రెడిట్ కార్డ్‌లు ఎంతగానో ఉపయోగపడతాయి. అయితే, వాటిలో చాలా కార్డులు "అన్‌సెక్యూర్డ్" పరిధిలోకి వస్తాయి. అంటే, ఎటువంటి ష్యూరిటీ లేకుండా క్రెడిట్ కార్డును పొందవచ్చు. అయితే, క్రెడిట్ కార్డు పొందడానికి మంచి క్రెడిట్ స్కోరు ఉండాలి. కానీ, కొందరికి మెరుగైన స్కోర్ ఉండకపోవచ్చు. ముఖ్యంగా గృహిణులు, రిటైర్ అయిన వారు, ఇప్పుడే సంపాదన మొదలయిన వారు సాధారణ క్రెడిట్ కార్డులు పొందడం కష్టం. అందుకే వీరు వెంటనే క్రెడిట్ కార్డు పొందాలనుకుంటే ఖీణ హామీగా ఉంచి 'సెక్యూర్డ్ క్రెడిట్ కార్డు'ను పొందే అవకాశముందంటున్నారు.సెక్యూర్డ్ క్రెడిట్ కార్డు దరఖాస్తు ప్రక్రియలో క్రెడిట్ స్కోరు, ఆదాయ స్థాయి లేదా ఉద్యోగ ప్రొఫైల్ వంటి అంశాలను బ్యాంకులు పరిగణనలోకి తీసుకోవంటున్నారు. ఎందుకంటే, ఇక్కడ ఫిక్స్‌డ్ డిపాజిట్ హామీగా ఉంటుంది.. కాబట్టి కార్డు జారీ చేసిన బ్యాంకుకు రిస్క్ ఉండదంటున్నారు. ఈ కార్డు తీసుకున్న తర్వాత బకాయిలను తిరిగి చెల్లించడంలో కస్టమర్ విఫలమైతే, కార్డును జారీ చేసిన సంస్థ వాటిని వసూలు చేసేందుకు ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను లిక్విడేట్ చేసే అవకాశం ఉంటుందం టున్నారు.క్రెడిట్ స్కోరును పెంచుకోవడానికి ఈ కార్డులు ఎంతగానో సహాయపడతాయంటున్నారు. తక్కువ క్రెడిట్ హిస్టరీ ఉన్నవాళ్లు ఈ కార్డును పొందిన తర్వాత మెరుగైన క్రెడిట్ ప్రొఫైల్‌ను నిర్మించుకోవడానికి అవకాశముంటుందంటున్నారు. సెక్యూర్డ్ క్రెడిట్ కార్డులతో జరిపిన ట్రాన్సాక్షన్ వివరాలు కూడా క్రెడిట్ బ్యూరోలకు అందుతాయని చెబుతున్నారు. బ్యూరోలు క్రెడిట్ స్కోర్‌ను లెక్కించడానికి ఈ డేటాను ఉపయోగిస్తాయి కాబట్టి, ఇది విశ్వసనీయతను పెంచడంలోనూ సహాయపడుతుందంటున్నారు. సెక్యూర్డ్ కార్డులతో క్రెడిట్ స్కోరు పెంచుకోవడం వల్ల భవిష్యత్తులో రుణాలు, ఇతర క్రెడిట్ ఎంపికలను పొందే అవకాశాలను పెంచుకోవచ్చని సూచిస్తున్నారు.సాధారణంగా బ్యాంకులు ష్యూరిటీగా ఉంచిన ఫిక్స్‌డ్ డిపాజిట్ విలువ ఆధారంగా సెక్యూర్డ్ క్రెడిట్ కార్డు లిమిట్‌ను నిర్ణయిస్తుంది. క్రెడిట్ కార్డు జారీచేసే సంస్థలు రిస్క్ తీసుకునే సామర్థ్యాన్ని బట్టి ఎఫ్‌డీ మొత్తంపై 80 నుంచి 90 శాతం వరకు క్రెడిట్ పరిమితిని అందిస్తాయి. అంతేకాకుండా, ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై మెచ్యూరిటీ వరకు వడ్డీ వస్తుంది. దీనివల్ల సెక్యూర్డ్ క్రెడిట్ కార్డుదారులు స్థిరమైన రాబడిని అందుకుంటూనే, క్రెడిట్ సదుపాయాన్ని కూడా పొందుతారని చెబుతున్నారు.

## సెక్యూర్డ్ కార్డ్ ప్రయోజనాలు:

ఇతర క్రెడిట్ కార్డుల మాదిరిగానే సెక్యూర్డ్ క్రెడిట్ కార్డును కూడా స్వదేశంలో/విదేశంలో కొనుగోళ్లు, పేమెంట్స్ చేయడానికి ఉపయోగించవచ్చంటున్నారు.ఈ కార్డు బిల్లులను సకాలంలో చెల్లించడం ద్వారా, మెరుగైన క్రెడిట్ హిస్టరీని పొందొచ్చని వివరిస్తున్నారు.సెక్యూర్డ్ క్రెడిట్ కార్డును తెలివిగా ఉపయోగిస్తే, కొంత కాలానికి అన్‌సెక్యూర్డ్ క్రెడిట్ కార్డుకు అప్‌గ్రేడ్ కావచ్చని సలహా ఇస్తున్నారు.కార్డు జారీ చేసే సంస్థలు అదనపు పూచీకత్తు(డిపాజిట్) అవసరం లేకుండా క్రెడిట్ పరిమితిని పెంచుతుంటారని.. సెక్యూర్డ్ కార్డుదారుడు డిపాజిట్ హామీగా ఉన్న క్రెడిట్ పరిమితి కంటే ఎక్కువ ఖర్చు చేయరు కాబట్టి, ఖర్చులు కూడా అదుపులో ఉంటాయంటున్నారు.

# 'బ్యాంకింగ్ రంగంలో ఏఐ బేస్డ్ ఫ్రాడ్స్‌పై ఆందోళన

**84 శాతం మందికి నష్టాలు'**

**భారతీయ బ్యాంకింగ్ రంగంలో పెరిగిన ఏఐ ఆధారిత మోసాలు**

**1,440 మంది బ్యాంకింగ్ రంగ నాయకులపై సర్వే**

**సైబర్ సెక్యూరిటీ, ఫిన్‌టెక్ సంస్థ బయోక్యాచ్ నివేదికలో సర్వే ఫలితాలు**




ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆర్థిక సంస్థలు ఏఐ ఆధారిత మోసాల పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు వెల్లడైంది. ఈ క్రమంలో భారతీయ బ్యాంకులు ఈ మోసాలకు సంబంధించిన సవాళ్లను తీవ్రంగా ఎదుర్కొంటున్నాయని స్పష్టమైంది. గత ఏడాది కాలంలో 84 శాతం మంది బ్యాంకింగ్ రంగ నాయకులు (బ్యాంకింగ్ లీడర్స్) ఫ్రాడ్స్ వల్ల అధిక నష్టాలను చవిచూసినట్లు తేలింది. ఈ మేరకు ప్రముఖ సైబర్ సెక్యూరిటీ, ఫిన్‌టెక్ సంస్థ బయోక్యాచ్ తన నివేదికలో సర్వే ఫలితాలను వెల్లడించింది.25 దేశాలకు చెందిన ఫ్రాడ్ మేనేజ్‌మెంట్, యాంటీ మనీలాండరింగ్, రిస్క్ అండ్ కంప్లయన్స్ విభాగాలలో పనిచేస్తున్న 1,440 మంది బ్యాంకింగ్ రంగ నాయకుల అభిప్రాయాలను ఈ సర్వే కోసం సేకరించారు. ఈ సర్వేలో ఆర్థిక మోసాలు, ఏఐ ఆధారిత ముప్పుల విషయంలో భారత్ అత్యంత ఆందోళన చెందుతున్న, తీవ్ర ప్రభావానికి గురవుతున్న దేశాలలో ఒకటిగా నిలిచింది. రాబోయే ఏడాదిలో ఏఐ ఏజెంట్లను బ్యాంకింగ్ రంగాన్ని దుర్వినియోగం చేయగల అతిపెద్ద బలహీనతగా ప్రతిస్పందనదారులు గుర్తించారు.భారతదేశంలో సర్వే చేసిన 100 మంది బ్యాంకింగ్, ఆర్థిక నేరాల నివారణ విభాగ నాయకులలో 90 శాతం మంది తమ సంస్థలలో గత ఏడాది కాలంలో మోసాల ప్రయత్నాలు పెరిగాయని చెప్పారు. ఇది ప్రపంచ మోసాల సగటులో 81 శాతం కంటే గణనీయంగా ఎక్కువ. గత సర్వేలో నమోదైన 70 శాతంతో పోలిస్తే ఈ సంఖ్యలో భారీ పెరుగుదల కనిపించింది. ప్రపంచ సగటు 76 శాతంతో పోలిస్తే, 84 శాతం మంది భారతీయ బ్యాంకింగ్ నాయకులు మోసాల వల్ల నష్టాలు పెరుగుతున్నట్లు చెప్పారు. గతేడాది సర్వేలో కేవలం 57 శాతం మంది మాత్రమే ఫ్రాడ్‌ల వల్ల నష్టపోయారు. ఈసారి ఆ సంఖ్యలో గణనీయమైన పెరుగుదల నమోదైంది.ఆర్థిక మోసాలలో కృత్రిమ మేధస్సు పాత్రపై పెరుగుతున్న ఆందోళనలను ఈ నివేదిక ఎత్తిచూపింది. 93 శాతం మంది భారతీయ ప్రతిస్పందనదారులు ఏఐ వల్ల మోసాలు, స్కామ్ పద్ధతులు మరింత అధునాతనంగా మారాయని భావిస్తున్నారు. అలాగే 90 శాతం మంది భవిష్యత్తులో చట్టబద్ధమైన ఏఐ సహాయక చర్యలకు హానికరమైన, తారుమారు చేసిన కార్యకలాపాలకు మధ్య వ్యత్యాసాన్ని గుర్తించడం చాలా సవాలుతో కూడుకున్న పని అని పేర్కొన్నారు. మోసపూరిత కార్యకలాపాల వేగం విషయంలో కూడా భారతీయ బ్యాంకింగ్ నాయకులు ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆందోళన చెందుతున్న వారిలో ఉన్నారు. ప్రపంచ సగటు 76 శాతంతో పోలిస్తే 95 శాతం మంది ప్రతిస్పందనదారులు మోసాల వేగం పెరుగుతుండటం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.సర్వేలో పాల్గొన్న భారతీయులలో సుమారు 48 శాతం మంది తమ సంస్థలు ఏటా మోసాల కారణంగా 10 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ నష్టపోతున్నాయని తెలిపారు. వీరిలో 32 శాతం మంది 25 మిలియన్ డాలర్లు, 16 శాతం మంది 50 మిలియన్ డాలర్లు, 6 శాతం మంది ప్రతి ఏటా 100 మిలియన్ డాలర్లకు పైగా నష్టాలను తమ సంస్థలు చవిచూస్తున్నాయని స్పష్టం చేశారు. ఈ మోసాల వల్ల వినియోగదారులు కూడా తీవ్రంగా నష్టపోతున్నట్లు వెల్లడించారు. సర్వేలో పాల్గొన్న 58 శాతం మంది తమ వినియోగదారులు ఏటా మోసాల కారణంగా 5 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ నష్టపోతున్నారని అంచనా వేశారు. 44 శాతం మంది 10 మిలియన్ డాలర్లకు పైగా నష్టాలను భరిస్తున్నాయని తెలిపారు.భారత్‌లో తక్షణ చెల్లింపు ప్లాట్‌ఫారమ్‌లు కూడా మోసాలకు ఒక ప్రధాన కారణమని కూడా బయోక్యాచ్ నివేదిక అంచనా వేసింది. యూపీఐ వేగంగా విస్తరించడం మోసగాళ్లకు కొత్త అవకాశాలను సృష్టిస్తోందని పేర్కొంది. అయితే ఈ నివేదికపై బయోక్యాచ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గాడి మజోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. వినియోగదారులు ఈ-కామర్స్ సైట్లు, ఆర్థిక సంస్థలతో వ్యవహరించే విధానాన్ని ఏఐ పునర్నిర్మిస్తోందని అభిప్రాయపడ్డారు. అలాగే నేరగాళ్లు మోసాలను అమలు చేసే విధానాన్ని కూడా ఇది మారుస్తుందని చెప్పారు. ఈ మోసాలను అరికట్టేందుకు చాలా జాగ్రత్తలు వహించాలని సూచించారు.

# కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

**ఇథనాల్ పెట్రోల్‌పై సుంకం తొలగింపు**

**ఇథనాల్ పెట్రోల్ వాడకాన్ని ప్రోత్సహించే చర్యలు**

**ఇథనాల్ కలిపిన పెట్రోల్‌పై సుంకాన్ని తొలగించిన కేంద్రప్రభుత్వం**



పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన మార్కెట్లపై ప్రభావం చూపుతున్నాయి. ముడి చమురు ధరలు అంతర్జాతీయంగా పెరుగుతుండటంతో భారత్ వంటి దిగుమతులపై ఆధారపడే దేశాలకు అదనపు భారం తప్పడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇథనాల్ కలిపిన పెట్రోల్ వినియోగాన్ని మరింత ప్రోత్సహించేందుకు అధిక శాతం ఇథనాల్ మిశ్రమాలతో కూడిన పెట్రోల్‌పై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని పూర్తిగా మినహాయించింది.ఆర్థిక మంత్రిత్వశాఖ రెవెన్యూ విభాగం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ఈ నిర్ణయాన్ని ప్రకటించింది. ఇప్పటివరకు ఈ20 పెట్రోల్‌పై దృష్టి సారించిన ప్రభుత్వం ఇప్పుడు తదుపరి దశకు అడుగులు వేస్తున్న సంకేతాలు ఇచ్చింది. ఈ22, ఈ25, ఈ27, ఈ30 ఇథనాల్ మిశ్రమ పెట్రోల్‌కు సున్నా శాతం ఎక్సైజ్ డ్యూటీ వర్తిస్తుందని స్పష్టం చేసింది. కేంద్రం ప్రకటించిన నిబంధనల ప్రకారం ఈ22 పెట్రోల్‌లో 78 శాతం సాధారణ పెట్రోల్, 22 శాతం ఇథనాల్ ఉండాలి. అదే విధంగా ఈ25లో 75 శాతం పెట్రోల్, 25 శాతం ఇథనాల్, ఈ27లో 73 శాతం పెట్రోల్, 27 శాతం ఇథనాల్, ఈ30లో 70 శాతం పెట్రోల్, 30 శాతం ఇథనాల్ ఉండాలి. ఈ మిశ్రమాలు భారత ప్రమాణాల సంస్థ (బీఐఎస్) నిర్దేశించిన ఐఎస్ 19850 ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని ప్రభుత్వం పేర్కొంది.ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశం ముడి చమురు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడమే. ప్రస్తుతం భారత్ తన చమురు అవసరాల్లో సుమారు 85 నుంచి 87 శాతం వరకు దిగుమతుల ద్వారానే సమకూర్చుకుంటోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు పెరిగిన ప్రతిసారి దేశీయ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడుతోంది. ఈ పరిస్థితుల్లో దేశీయంగా ఉత్పత్తి అయ్యే ఇథనాల్ వినియోగాన్ని పెంచడం ద్వారా దిగుమతి వ్యయాన్ని తగ్గించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.ఇథనాల్ కార్యక్రమం భారత్‌లో వేగంగా ముందుకు సాగుతోంది. జాతీయ జీవ ఇంధన విధానాన్ని 2018లో ప్రవేశపెట్టగా, 2022లో దానిలో మార్పులు చేశారు. మొదట 2030 నాటికి 20 శాతం ఇథనాల్ మిశ్రమ లక్ష్యాన్ని నిర్దేశించినప్పటికీ, దానిని ముందుగానే 2025-26 ఇథనాల్ సరఫరా సంవత్సరానికే పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ లక్ష్య సాధనలో ప్రభుత్వం గణనీయమైన పురోగతి సాధించింది. 2022 జూన్‌లోనే 10 శాతం ఇథనాల్ మిశ్రమ లక్ష్యాన్ని ముందుగానే చేరుకుంది. అనంతరం 2022-23లో 12.06 శాతం, 2023-24లో 14.60 శాతం, 2024-25లో ఫిబ్రవరి చివరి నాటికి 17.98 శాతం వరకు ఇథనాల్ మిశ్రమం పెరిగింది.ఇథనాల్ వినియోగం పెరగడం వల్ల రైతులకు కూడా లాభం చేకూరుతుందని ప్రభుత్వం చెబుతోంది. చెరకు, మొక్కజొన్న వంటి పంటల నుంచి ఇథనాల్ ఉత్పత్తి చేయడం ద్వారా రైతులకు అదనపు మార్కెట్ లభిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, విదేశాలకు వెళ్లే చమురు దిగుమతి వ్యయం దేశంలోనే తిరుగుతుందని కేంద్ర మంత్రులు పలుమార్లు పేర్కొన్నారు. అయితే అధిక శాతం ఇథనాల్ మిశ్రమాలపై కొన్ని సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా పాత వాహనాల్లో ఇంధన సామర్థ్యం తగ్గుతుందా ఇంజిన్‌పై ప్రభావం ఉంటుందా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అయితే ఆటోమొబైల్ పరిశ్రమ ప్రతినిధులు ఈ20 వరకు చాలా వాహనాలు సురక్షితంగా వినియోగించగలవని చెబుతున్నారు. అధిక శాతం ఇథనాల్ మిశ్రమాల వినియోగానికి ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాల అవసరం ఉండొచ్చని అభిప్రాయ పడుతున్నారు.ఇటీవలే ప్రభుత్వం ఈ85 ఇంధనాన్ని కూడా ప్రవేశపెట్టింది. ఇందులో 85 శాతం ఇథనాల్, 15 శాతం పెట్రోల్ ఉంటుంది. ప్రస్తుతం దేశంలోని కొన్ని ఎంపిక చేసిన పెట్రోల్ బంకుల ద్వారా ఈ85ను విక్రయిస్తున్నారు. ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాల కోసం దీన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ20తో పోలిస్తే లీటరుకు సుమారు రూ.20 తక్కువ ధరకు విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర పెట్రోలియం శాఖ తెలిపింది.ఇదిలా ఉండగా, ఇథనాల్ కలిపిన పెట్రోల్ ధరలు తప్పనిసరిగా తక్కువగానే ఉంటాయని భావించాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. గతంలో పెట్రోల్‌తో పోలిస్తే ఇథనాల్ సేకరణ వ్యయం కొన్ని సందర్భాల్లో ఎక్కువగానే నమోదైంది. అయినప్పటికీ దీర్ఘకాలికంగా దిగుమతుల భారం తగ్గించడం, పర్యావరణ పరిరక్షణ, రైతులకు మద్దతు వంటి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్రం ఈ దిశగా అడుగులు

# స్టాక్ మార్కెట్లలో భారీ జోష్

**సెన్సెక్స్ 1,000 పాయింట్ల జంప్ , 23,455 స్థాయిని తాకిన నిఫ్టీ**

**రియాల్టీ, ఆటో షేర్లలో కొనుగోళ్లు , ముడిచమురు ధరలు తగ్గడం ఊరట**

**ఆసియా, అమెరికా మార్కెట్లలో జోష్ , ఇరాన్ ఉద్రిక్తతలు తగ్గుతాయన్న ఆశలు**



దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాలతో దూసుకెళ్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు, ముడిచమురు ధరలు తగ్గడం, ఇరాన్‌పై దాడులను ట్రంప్ నిలిపివేశారన్న వార్తలు ఇన్వెస్టర్లలో ఉత్సాహాన్ని పెంచాయి. దీంతో మార్కెట్లలో కొనుగోళ్లు జోరందుకున్నాయి.ఆరంభ ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఏకంగా 1,000 పాయింట్ల వరకు ఎగబాకింది. 1.35 శాతం లాభంతో 74,834 పాయింట్ల ఇంట్రాడే గరిష్ఠ స్థాయిని తాకింది. మరోవైపు నిఫ్టీ కూడా దాదాపు 300 పాయింట్లు పెరిగి 23,455 స్థాయికి చేరుకుంది. మార్కెట్ ప్రారంభం నుంచే బలమైన కొనుగోళ్లు కనిపించాయి.రంగాల వారీగా చూస్తే దాదాపు అన్ని సూచీలు గ్రీన్‌లోనే ట్రేడవుతున్నాయి. రియాల్టీ సూచీ 2.5 శాతానికి పైగా లాభపడి టాప్ గెయినర్‌గా దూసుకెళ్తోంది. ఆటో, ప్రైవేట్ బ్యాంకులు, పీఎస్‌యూ బ్యాంకులు కూడా మంచి లాభాలు నమోదు చేస్తున్నాయి. మీడియా, ఆయిల్ అండ్ గ్యాస్, సిమెంట్, కెమికల్స్, కన్స్యూమర్ డ్యూరబుల్స్ రంగాల షేర్లలో కూడా కొనుగోళ్లు కనిపించాయి.మెటల్ షేర్లు కూడా లాభాల్లో ట్రేడ్ అయ్యాయి. ఎఫ్‌ఎంసీజీ, ఫార్మా, హెల్త్‌కేర్ సూచీలు కూడా సానుకూలంగా కదిలాయి. మార్కెట్‌లో విస్తృత స్థాయిలో కొనుగోళ్లు కనిపించడం ఇన్వెస్టర్ల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లలో కూడా జోష్ కొనసాగుతోంది. జపాన్ నిక్కీ సూచీ 3 శాతానికి పైగా ఎగబాకగా, హాంకాంగ్ హ్యాంగ్‌సెంగ్ 2 శాతం పెరిగింది. దక్షిణ కొరియా కోస్పీ సూచీ 8 శాతానికి పైగా లాభపడింది. అమెరికా మార్కెట్లు కూడా గురువారం భారీ లాభాలతో ముగిశాయి.ముడిచమురు ధరలు తగ్గడం మార్కెట్లకు మరింత ఊరటనిచ్చింది. అమెరికా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 85 డాలర్లకు పడిపోయింది. బ్రెంట్ క్రూడ్ ధర కూడా 88.94 డాలర్ల వద్దకు దిగివచ్చింది. చమురు ధరల తగ్గుదల భారత్ వంటి దిగుమతి దేశాలకు సానుకూల అంశంగా మారింది.

# ప్రపంచ తొలి ట్రిలియనీర్‌గా మస్క్

**ఆయన సంపద భారత జీడీపీలో నాలుగో వంతు!**

**1.1 ట్రిలియన్ డాలర్లకు చేరిన సంపద**

**స్పేస్‌ఎక్స్ ఐపీఓతో సంపదలో భారీ పెరుగుదల**

**తైవాన్ జీడీపీ కంటే ఎక్కువ ఆస్తులు**

**స్పేస్‌ఎక్స్ వాటా విలువే 866 బిలియన్ డాలర్లు**

**ప్రపంచ కుబేరుల జాబితాలో మస్క్ అగ్రస్థానం**




ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మరో అరుదైన రికార్డు సృష్టించారు. 1 ట్రిలియన్ డాలర్లకు పైగా వ్యక్తిగత సంపద కలిగిన తొలి వ్యక్తిగా నిలిచారు. స్పేస్‌ఎక్స్ ఐపీఓ విజయవంతం కావడంతో మస్క్ సంపద భారీగా పెరిగింది. ప్రస్తుతం ఆయన నికర ఆస్తుల విలువ 1.1 ట్రిలియన్ డాలర్లను (రూ.94.6 లక్షల కోట్లు) దాటనున్నట్లు అంచనాలు చెబుతున్నాయి.స్పేస్‌ఎక్స్ షేర్లు మార్కెట్లోకి రావడంతో మస్క్ సంపదలో ఒక్కసారిగా భారీ పెరుగుదల నమోదైంది. ఐపీఓకు ముందు ఆయన సంపద సుమారు 780 బిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. ఇప్పుడు స్పేస్‌ఎక్స్‌లోని వాటా విలువ ఒక్కటే 866 బిలియన్ డాలర్లకు చేరినట్లు తెలుస్తోంది. టెస్లా, ఇతర కంపెనీల్లోని వాటాలను కలుపుకొంటే మొత్తం సంపద 1.1 ట్రిలియన్ డాలర్లను దాటుతోంది.ఈ స్థాయిలో సంపద కలిగిన వ్యక్తి ఇప్పటివరకు లేరు. స్పేస్‌ఎక్స్ ఐపీఓకు ముందు కూడా మస్క్ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు. ఆయన సంపద దాదాపు 971 బిలియన్ డాలర్లుగా ఉండేది. రెండో స్థానంలో ఉన్న గూగుల్ సహ వ్యవస్థాపకుడు ల్యారీ పేజ్ సంపద సుమారు 304 బిలియన్ డాలర్లు మాత్రమేమస్క్ సంపద ఇప్పుడు కొన్ని దేశాల మొత్తం ఆర్థిక వ్యవస్థలనే దాటిపోవడం విశేషం. అంతర్జాతీయ ద్రవ్య నిధి అంచనాల ప్రకారం తైవాన్ జీడీపీ విలువ 976.7 బిలియన్ డాలర్లు.ప్రస్తుతం భారత జీడీపీ సుమారు 4.15 ట్రిలియన్ డాలర్లని (రూ.356.9 లక్షల కోట్లు) అంచనా. అంటే మన దేశ ఆర్థిక వ్యవస్థలో దాదాపు నాలుగో వంతుకు సమానమైన సంపద ఒక్క మస్క్ వద్దే ఉంది.1971లో దక్షిణాఫ్రికాలో జన్మించిన ఎలాన్ మస్క్ గత మూడు దశాబ్దాల్లో ప్రపంచ వ్యాపార రంగాన్ని ప్రభావితం చేసిన వ్యక్తిగా ఎదిగారు. టెస్లా ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలకు కొత్త దిశ చూపించారు. స్పేస్‌ఎక్స్‌తో అంతరిక్ష రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. న్యూరాలింక్, బోరింగ్ కంపెనీ వంటి సంస్థలను కూడా స్థాపించారు. 2022లో ట్విట్టర్‌ను కొనుగోలు చేసి దానికి 'ఎక్స్'గా పేరు మార్చిన సంగతి తెలిసిందే.మస్క్ కంపెనీలకు పెట్టుబడిదారులు ఇస్తున్న ప్రత్యేక విలువను మార్కెట్ విశ్లేషకులు 'ఎలాన్ ప్రీమియం'గా అభివర్ణిస్తున్నారు. ఆయన ఆలోచనలు, వ్యాపార దూకుడు, భవిష్యత్‌పై పెట్టే భారీ పందేలు పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని చెబుతున్నారు. అందుకే సంప్రదాయ విలువల లెక్కలకు మించి ఆయన కంపెనీలకు మార్కెట్‌లో భారీ విలువ లభిస్తోందని విశ్లేషిస్తున్నారు.

# ఓపెన్ కిచెన్ల శకం ముగిసిందా

# 2026 వంటగది కొత్త ట్రెండ్స్ ఇవే!



అమెరికా వంటి దేశాల్లో ఇంటి యజమానులు ఇప్పుడు కొత్త ఇల్లు కొనడం కంటే ఉన్న ఇంటిని, ముఖ్యంగా వంటగదిని అందంగా మార్చుకోవడంపై ఎక్కువ దృష్టి పెడుతున్నారు. ఆకాశాన్నంటుతున్న ఇళ్ల ధరలు, మార్కెట్లో ఇళ్ల కొరత కారణంగా ఈ ధోరణి పెరిగింది. థంబ్‌టాక్ అనే సంస్థ నిర్వహించిన సర్వే ప్రకారం, గత ఏడాదితో పోలిస్తే 2026లో కిచెన్ రెనోవేషన్లు ఏకంగా 67 శాతం పెరిగాయి.ఇంటిని మార్చలేని పరిస్థితుల్లో, చాలామంది తమ వద్ద ఉన్న డబ్బుతో కిచెన్లను ఆధునికంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దుకుంటున్నారు. స్టోరేజీ సరిపోకపోవడం (47 శాతం), వంటగది లేఅవుట్ బాగోకపోవడం (36 శాతం) వంటి సమస్యలను అధిగమించేందుకు ఈ రెనోవేషన్లు చేస్తున్నారు.ఒకప్పుడు బాగా ప్రాచుర్యం పొందిన పూర్తిగా ఓపెన్ కిచెన్ల స్థానంలో ఇప్పుడు సెమీ-ఓపెన్ డిజైన్లకు డిమాండ్ పెరుగుతోంది. ఇంట్లో శబ్దాలు రావడం, వంటగది చిందరవందరగా కనిపించడం వంటి కారణాలతో చాలామంది ఈ కొత్త శైలిని ఇష్టపడుతున్నారు.మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, సోషల్ మీడియా, వీడియో కాల్స్‌లో తమ కిచెన్ అందంగా కనిపించాలని చాలామంది కోరుకుంటున్నారు. దీనికోసం ప్రత్యేక లైటింగ్, ఆకర్షణీయమైన టైల్స్, గోడలకు వాల్‌పేపర్లు వాడుతున్నారు. తమకు ఆనందం కలిగించే రంగులు, డిజైన్లను ఎంచుకోవడం ("జాయ్‌డ్రెంచింగ్") ఈ ఏడాది ప్రధాన ట్రెండ్‌గా నిలిచింది.వీటితో పాటు స్మార్ట్ టెక్నాలజీ వాడకం కూడా పెరిగింది. వాయిస్ కమాండ్‌తో పనిచేసే ఓవెన్లు, యాప్‌తో నియంత్రించే రిఫ్రిజిరేటర్లు, కాఫీ మేకర్ల వంటివి వంటగదిలో భాగమవుతున్నాయి. అలాగే, ఇంట్లో మొక్కలు, సహజమైన కలప, రాళ్ల వంటి వాటిని ఉపయోగించి ప్రకృతికి దగ్గరగా ఉండే వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. మొత్తం మీద, నేటి వంటగదులు కేవలం వంట చేసే ప్రదేశాలుగా కాకుండా, వ్యక్తిగత అభిరుచులకు, ఆధునిక జీవనశైలికి అద్దం పట్టేలా మారుతున్నాయి.

తొలివార్త

శనివారం 13 - 06 - 2026



# మెగా హీరోల దూకుడు.. మూడు సినిమాలతో 900 కోట్ల బిజినెస్

తెలుగు సినీ పరిశ్రమలో ప్రస్తుతం మెగా హీరోల హవా కొనసాగుతోంది. వరుస విజయాలతో బాక్సాఫీస్‌ను షేక్ చేస్తూ మెగా ఫ్యామిలీ హీరోలు మరోసారి తమ స్టార్ పవర్‌ను నిరూపిస్తున్నారు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్, చిరంజీవి, రామ్ చరణ్ నటించిన తాజా చిత్రాలు భారీ వసూళ్లు నమోదు చేయడంతో మెగా అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. ఒక్కో హీరో ఒక్కో స్టైల్‌లో ప్రేక్షకులను అలరిస్తూ, రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. 2025లో విడుదలైన ఓజీ ద్వారా పవన్ కళ్యాణ్ అభిమానులకు సరికొత్త అనుభూతిని అందించారు. స్టైలిష్ యాక్షన్ అవతార్‌లో కనిపించిన పవన్, తన స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.తెలుగు వార్తలు సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్, పవన్ లుక్, డైలాగ్స్ అభిమానుల్లో భారీ క్రేజ్‌ను తీసుకువచ్చాయి. విడుదల అనంతరం ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి పవన్ కెరీర్‌లో అత్యంత విజయవంతమైన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది.ఇక మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకర వరప్రసాద్ గారు సంక్రాంతి బరిలో విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంది. 70 ఏళ్ల వయసులోనూ తన ఫిట్‌నెస్, ఎనర్జీ, కామెడీ టైమింగ్‌తో చిరంజీవి మరోసారి ప్రేక్షకులను మెప్పించారు. కొత్త లుక్‌తో తెరపై కనిపించిన ఆయనకు అభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ చిత్రం కూడా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించి సంక్రాంతి సీజన్‌లో భారీ విజయంగా నిలిచింది. ఇక ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న చిత్రం పెద్ది. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన ఈ స్పోర్ట్స్ ఎమోషనల్ డ్రామాలో రామ్ చరణ్ తన కెరీర్‌లోనే అత్యంత భావోద్వేగభరితమైన పాత్రల్లో ఒకటి పోషించారు. సినిమాలో చరణ్ నటన, పాత్ర కోసం చేసిన కష్టం ప్రేక్షకులను ఆకట్టుకుంది. భావోద్వేగ సన్నివేశాల్లో ఆయన ప్రదర్శనకు మంచి ప్రశంసలు లభిస్తున్నాయి. ఇప్పటికే రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించిన ఈ చిత్రం, త్వరలోనే రూ.400 కోట్ల మార్క్‌ను అందుకునే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మొత్తంగా పవన్ కళ్యాణ్ 'ఓజీ', చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు', రామ్ చరణ్ 'పెద్ది' చిత్రాలు కలిసి రూ.900 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు నమోదు చేసినట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఇటీవల కాలంలో టాలీవుడ్ ఎదుర్కొంటున్న సవాళ్ల మధ్య ఈ భారీ విజయాలు పరిశ్రమకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయని ట్రేడ్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రభాస్‌తో ధురంధర్ దర్శకుడు ఆదిత్య ధర్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, పాన్ ఇండియా దర్శకుడు ఆదిత్య ధర్ కలయికపై వార్తలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. సోషల్ మీడియాలో ఈ కాంబినేషన్ గురించి ప్రచారం జోరుగా సాగుతోంది. కానీ ఇందులో ఎలాంటి వాస్తవం లేదు. వాళ్లిద్దరూ కలిశారనేది నిజం. కొన్ని ఐడియాస్ షేర్ చేసుకున్నారనేది కూడా నిజం. కానీ ఈ కాంబినేషన్ పై ఎలాంటి కన్ ఫర్మేషన్ లేదు. ఇదే విషయాన్ని పరిశ్రమ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రభాస్ ప్రస్తుతం వరుసగా పాన్ ఇండియా చిత్రాలతో బిజీగా ఉన్నాడు. ఓవైపు దర్శకుడు సందీప్ వంగాతో స్పిరిట్ షూటింగ్ జరుగుతోంది. మరోవైపు ఫౌజీ సెట్స్ పై ఉంది. వాటితో పాటు కల్కి-2 సినిమా పనులు కూడా కొనసాగుతున్నాయి. అనంతరం సలార్-2 కూడా లైన్‌లో ఉంది. ఇలాంటి బిజీ షెడ్యూల్ మధ్య ప్రభాస్ మరో కొత్త ప్రాజెక్ట్‌కు కాల్షీట్లు కేటాయించే పరిస్థితి లేదు. ఇక ఆదిత్య ధర్ విషయానికి వస్తే.. ఆయనకు ఇప్పటికే జియోతో మరో చిత్రానికి కమిట్‌మెంట్ ఉంది. జీ స్టూడియోస్ కూడా ఆయనతో కొత్త ప్రాజెక్ట్ కోసం ప్రయత్నాలు చేస్తోంది. తాజాగా ఓటీటీలో విడుదలైన ధురంధర్-2 (ది రివెంజ్) రికార్డ్ వ్యూస్ తో దూసుకుపోతోంది. రణ్వీర్ సింగ్ హీరోగా వచ్చిన ఈ ఫ్రాంచైజీ ఆల్ టైమ్ హిట్స్ లో ఒకటిగా నిలిచింది. అందువల్ల ప్రభాస్ -- ఆదిత్య ధర్ కాంబినేషన్ పై ప్రస్తుతానికి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. వీళ్ల మధ్య ఎలాంటి కథా చర్చలు జరగలేదు. కానీ కొన్ని నిర్మాణ సంస్థలు మాత్రం వీళ్లను కలిపే ప్రయత్నం చేస్తున్నాయన్నది మాత్రం నిజం.



# సూర్య '50'వ సినిమా టాలీవుడ్ డైరెక్టర్‌తోనేనా? హాట్ టాపిక్‌గా ఆ క్రేజీ కాంబినేషన్!


కోలీవుడ్ వర్గాల్లో ఇప్పుడు ఒక ఆసక్తికరమైన వార్త హల్‌చల్ చేస్తోంది. వైవిధ్యభరితమైన పాత్రలతో దేశవ్యాప్తంగా భారీ క్రేజ్ సంపాదించుకున్న స్టార్ హీరో సూర్య ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా గడుపుతున్నారు. ఇటీవలే 'కరుప్పు' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, తన నటనతో విమర్శకుల ప్రశంసలు సైతం దక్కించుకుని మంచి జోష్‌లో ఉన్నారు సూర్య. ఈ ఉత్సాహంతోనే ఆయన తన తదుపరి చిత్రాలను శరవేగంగా పూర్తి చేసే పనిలో పడ్డారు. ప్రస్తుతం ఆయన టాలెంటెడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వంలో తన 46వ చిత్రమైన 'విశ్వనాథ్ అండ్ సన్స్' షూటింగ్‌ను ముగించుకుని, విడుదలకు సిద్ధం చేస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని ఈ ఏడాది ఆగస్టు 14వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు చిత్రబృందం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమా విడుదలైన వెంటనే సూర్య ఏమాత్రం గ్యాప్ తీసుకోకుండా తన 47వ ప్రాజెక్టును పట్టాలెక్కించబోతున్నాడు. క్రేజీ డైరెక్టర్ జీతూ మాధవన్ దర్శకత్వంలో 'సూర్య 47' సినిమా తెరకెక్కనుంది. ఈ చిత్రంతో పాటు సూర్య ఫ్యూచర్ లైనప్‌లో టాలెంటెడ్ డైరెక్టర్లు పా రంజిత్, టి.జె.జ్ఞానవేల్ వంటి ప్రముఖ దర్శకులు కూడా లైన్‌లో ఉన్నారు. వీరితో చేయబోయే సినిమాలు కూడా విభిన్నమైన జోనర్లలో ఉండబోతున్నాయని సమాచారం. అయితే వీటన్నింటికంటే ముఖ్యంగా ప్రస్తుతం ఇండస్ట్రీ వర్గాల్లో సూర్య కెరీర్‌కు సంబంధించిన ఒక ల్యాండ్‌మార్క్ మూవీ గురించిన చర్చ చాలా బలంగా నడుస్తోంది. సూర్య సినీ ప్రస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన, మైల్‌స్టోన్ లాంటి 50వ చిత్రాన్ని (ాబతీఅఖు 50) టాలీవుడ్ టాప్ కమర్షియల్ మాస్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కించబోతున్నారనే టాక్ ఫిలిం నగర్ సర్కిల్స్‌లో జోరుగా వినిపిస్తోంది. అనిల్ రావిపూడి చెప్పిన ఒక వినూత్నమైన కమర్షియల్ లైన్ సూర్యకు విపరీతంగా నచ్చిందని, అందుకనే ఈ మైల్‌స్టోన్ ప్రాజెక్ట్‌ను ఆయనకు అప్పగించే ఆలోచనలో సూర్య ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రేజీ కాంబినేషన్‌కు సంబంధించిన చర్చలు ఇప్పటికే ముగింపు దశకు చేరుకున్నాయని, అన్ని కుదిరితే త్వరలోనే ఈ ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.




# నాని 'ది ప్యారడైజ్' షూటింగ్ ఆలస్యం.. రెండు పార్టులుగా ప్లాన్ చేస్తున్నారా?

టాలీవుడ్ స్టార్ నటుడు నాని హీరోగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన భారీ చిత్రం 'ది ప్యారడైజ్'. వీరిద్దరి కాంబినేషన్‌లో గతంలో వచ్చిన బ్లాక్‌బస్టర్ హిట్ 'దసరా' తర్వాత వస్తున్న సినిమా కావడంతో, ఈ ప్రాజెక్ట్‌పై ప్రకటన వచ్చిన మొదటి రోజు నుంచే అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఈ చిత్రంలో నాని సరసన కయాదు లోహర్ కథానాయికగా నటిస్తోంది. అయితే, ప్రస్తుతం ఈ సినిమా చుట్టూ ఫిలిం నగర్ సర్కిల్స్‌లో ఒక ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. సినిమా షూటింగ్ ఊహించిన దానికంటే ఎక్కువగా ఆలస్యం అవుతుండడం, మరోవైపు సినిమాపై ఉన్న హైప్ క్రమంగా తగ్గే ప్రమాదం ఉందనే ఆందోళన అభిమానుల్లో వ్యక్తమవుతుండడమే దీనికి ప్రధాన కారణం. సాధారణంగా నాని సినిమాలు చాలా వేగంగా, పక్కా ప్లానింగ్‌తో పూర్తవుతుంటాయి. కానీ, 'ది ప్యారడైజ్' విషయంలో మాత్రం కథ వేరేలా కనిపిస్తోంది. అనుకున్న సమయానికి సినిమా పూర్తి కాకపోవడం నాని అభిమానులను సైతం తీవ్ర ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఎందుకంటే, ఈ ప్రాజెక్ట్ ప్రారంభమైనప్పటి నుండి నాని గానీ, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల గానీ, లేదా ఈ చిత్రంలోని ఇతర ముఖ్య నటీనటులు గానీ మరే ఇతర కొత్త సినిమాకూ కమిట్ అవ్వలేదు. అందరూ పూర్తిగా ఈ ఒక్క సినిమాపైనే తమ దృష్టిని కేంద్రీకరించారు. అయినప్పటికీ, గత కొన్ని నెలలుగా నిరంతరాయంగా షూటింగ్ జరుగుతున్నా, ఇంకా దాదాపు రెండు నెలలకు పైగానే టాకీ పార్ట్ మరియు మేజర్ యాక్షన్ షెడ్యూల్స్ బ్యాలన్స్ ఉన్నాయనే సరికొత్త రూమర్స్ ఇండస్ట్రీలో బలంగా వినిపిస్తున్నాయి. ఈ సుదీర్ఘమైన షూటింగ్ షెడ్యూల్స్ వెనుక ఉన్న అసలు కారణాలపై ఇప్పుడు సరికొత్త ఊహాగానాలు మొదలయ్యాయి. ఇన్ని రోజులుగా చిత్రీకరణ జరుపుకుంటుందంటే, 'ది ప్యారడైజ్' చిత్రాన్ని ఒకేసారి రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# మొదటి వారంలోనే రూ.345 కోట్లు.. రూ. 400 కోట్ల దిశగా రామ్ చరణ్ 'పెద్ది'




రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన మోస్ట్ అవేటెడ్ మూవీ 'పెద్ది' ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. 'ఉప్పెన' ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సానా అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఈ ఎమోషనల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా, గత వారం భారీ అంచనాల మధ్య థియేటర్లలోకి వచ్చింది. విడుదలకు ముందు నుంచే ఈ సినిమాపై ఉన్న క్రేజ్ కారణంగా, బుధవారం సాయంత్రం ప్రదర్శించిన పెయిడ్ ప్రీమియర్స్ నుంచే ఈ చిత్రానికి ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. మొదటి షో నుంచే పాజిటివ్ టాక్, బ్లాక్ బస్టర్ రివ్యూస్ సొంతం చేసుకోవడంతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి ఓపెనింగ్స్‌ను నమోదు చేసింది. ఆ అద్భుతమైన ఊపును అలాగే కొనసాగిస్తూ.. ఇప్పుడు ఈ చిత్రం విజయవంతంగా మొదటి వారం రన్‌ను పూర్తి చేసుకుని థియేటర్ల దగ్గర రియల్ ఛాంపియన్‌గా నిలిచింది. ఇక కలెక్షన్ల విషయానికి వస్తే, 'పెద్ది' కేవలం మొదటి వారంలోనే ప్రపంచవ్యాప్తంగా ఏకంగా రూ. 345 కోట్ల రూపాయల గ్రాస్ వసూళ్లను సాధించి సరికొత్త సెన్సేషన్ క్రియేట్ చేసింది. రామ్ చరణ్ కెరీర్‌లోనే సోలో హీరోగా ఇది బిగ్గెస్ట్ గ్రాసర్‌గా నిలిచింది. 'ఆర్ఆర్ఆర్' వంటి మల్టీస్టారర్ చిత్రం తర్వాత చరణ్ సత్తాను ఒంటరిగా బాక్సాఫీస్ వద్ద నిరూపించిన చిత్రమిదేనని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా ఎక్కడా తగ్గకుండా చాలా వేగంగా 400 కోట్ల మార్కు వైపు దూసుకుపోతోంది. లాంగ్ రన్‌లో ఈ చిత్రం ఇంకెన్ని వందల కోట్ల క్లబ్‌లో చేరుతుందో, ఎక్కడ ల్యాండ్ అవుతుందో చూడాలని ఇండస్ట్రీ వర్గాలు ఎంతో ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఈ చిత్రంలో రామ్ చరణ్ పవర్‌ఫుల్ పర్ఫార్మెన్స్‌కు తోడు, ఆయన సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించి తన నటనతో, గ్లామర్‌తో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. అలాగే సీనియర్ నటుడు జగపతి బాబు, కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ తమదైన సాలిడ్ మరియు వైవిధ్యమైన పాత్రల్లో నటించి సినిమాకు మరింత బలాన్ని చేకూర్చారు. ఈ ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామాకు ఆస్కార్ అవార్డ్ విన్నర్ ఏఆర్ రెహమాన్ అందించిన అద్భుతమైన సంగీతం మరియు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ (బీ+వీ) సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. అత్యంత భారీ బడ్జెట్‌తో, ఎక్కడా రాజీ పడకుండా వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మించారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వచ్చిన ఈ చిత్రం చరణ్ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బెస్ట్ మైల్‌స్టోన్‌గా నిలిచిపోవడం ఖాయంగా కనిపిస్తోంది.

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040